స్థాపితం : 1930 LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు కీర్తిశేషులు : నెల్లూరు శ్రీరామమూర్తి

సంపాదకీయం

సంపుటి : 78 సంచిక 46 16-11-2007 శుక్రవారం 16 పేజీలు వెల ప్రతి : రూ. 5/-





నెహ్రూకు వై.ఎస్. భూ బహుమానంతో

కోస్తాంధ్ర రాజకీయం సంక్షుభితం!

కంకిపాడు శాసనసభ్యుడు దేవినేని నెహ్రూకు ముఖ్యమంత్రి ఇచ్చిన భూ బహుమానం కోస్తాంధ్ర రాజకీయాలను సంక్షుభితం చేస్తున్నది. నూట ఇరవై కోట్ల రూపాయల విలువ చేసే



భారీ బహుమతి ఇది. ముఖ్యమంత్రి చేసిన ఒక్క సంతకంతో రాత్రికి రాత్రి నెహ్రూ అపరకుబేరుడిగా ఎదిగిపోయాడు. అది చూసి కోస్తా జిల్లా కాపు నేతలంతా కుతకుత ఉడికిపోతున్నారు. కాంగ్రెస్‌లోని చాలామంది ఎమ్మెల్యే లలో కూడా అది తీవ్రస్థాయి అసూయ కల్గిస్తున్నది. తమకా అదృష్టం దక్కలేదని బాధపడుతున్నారు. వైఎస్‌కు విధేయతలో తామేమి తక్కువ తిన్నామని మదనపడుతున్నారు. ఆయనొక్కడికే అన్ని కోట్లు దోచి పెట్టడమేమిటి, మేమేమి పాపం చేశామని ఆక్రోశ పడుతున్నారు.

ఒక పధకం ప్రకారమే ముఖ్యమంత్రి ఈ కానుక ఇచ్చాడని ఆంతరంగికులు చెప్తున్నారు. ఫైల్ మీద సంతకం చేయబోయే ముందు నెహ్రూను పిలిపించి మాట్లాడాడట ముఖ్యమంత్రి. నీ పని చేయాలని నిర్ణయం తీసుకున్నాను, దీనిమీద వివాదాలొస్తాయని నాకు తెలుసు, అయినాసరే సంతకం పెడుతున్నాను, అయితే నువ్వు కాంగ్రెస్‌లో నా మనిషిగా వుండాలి, నువ్వా హామీ ఇస్తే నీ పని జరిగిపోతుందని చెప్పాడట. ఉత్రవుడియంగా నూట ఇరవై కోట్లు వచ్చి ఒళ్లో వాలబోతున్నాయని అర్థంకాగానే దేవినేని నెహ్రూ ఒక విధమైన ఉద్విగ్నతకులోనై, నేను బ్రతికి ఉన్నంత కాలం మీ మనిషిగా పడివుంటాను. వాయిదా తప్పడం లేదు. దీన్ని ఇంకా ఆలస్యం చేయడం అంత ఆత్మహత్యా సదృశ్యమని బాగా అర్థమైంది ఆయనకు. అందువల్ల నూతన సంవత్సరం కానుకగా ఇవ్వాలన్న స్థిర నిర్ణయానికి వచ్చేశాడు.

అయితే రెండున్నరేళ్ల క్రితం ఈ పదవులకు తొలిసారిగా ఎంపిక జరిపినప్పటికీ, ఇప్పటికీ పార్టీలో చాలా తేడా వచ్చింది. ఆరోజు ఆయన మాటకు

కొత్త సంవత్సరానికి కార్పొరేషన్‌ల కానుక

నిరవధికంగా వాయిదా వేయడంపై కాంగ్రెస్ కార్యకర్తలలో, దిగువస్థాయి నేతలలో తీవ్ర అసంతృప్తి ఉందని ముఖ్యమంత్రికి సమాచారం అందుతున్నది. ఏడాదిన్నర వ్యవధిలో ఎన్నికలు పెట్టుకుని, అంత మందిని అసంతృప్తికి గురిచేయడం పార్టీకి ఏమాత్రం మంచిది కాదన్న నిజం ఆయనకు తెలుసు. చాలాకాలం క్రితమే ఈ పదవులు నింపడానికి ఒక జాబితా కూడా తయారు చేసుకున్నప్పటికీ, ఏదో ఒక కారణంతో హైదరాబాద్‌లో కానీ, ఢిల్లీలో కానీ ఎదురు లేదు. తనకు నచ్చిన వాడిని పిలిచి పదవి చేతిలో పెట్టాడు. కానీ ఇప్పుడు మాత్రం ఆయనకు అంత స్వేచ్ఛ ఇవ్వడానికి ఢిల్లీ పెద్దలు సుముఖంగా లేరని చెప్తున్నారు. ఎన్నికల సంవత్సరం కాబట్టి, పార్టీలోని తతిమా సీనియర్లకు కూడా ఎంతో కొంత అవకాశం ఇవ్వాలని, వారిచ్చే పేర్లను కూడా పరిశీలించాలని సూచించిందట అధిష్టానం.

కొరవ 14వ పేజీలో

ఆరేడు నెలల నుంచి ఖాళీగా ఉన్న కార్పొరేషన్ ఛైర్మన్, డైరెక్టర్ పదవులను కాంగ్రెస్ కార్యకర్తలకు న్యూ ఇయర్ గిఫ్ట్‌గా ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్ణయించినట్లు చెప్తున్నారు. ఇందు కోసం డిసెంబర్ నెల మొదటి వారంలో ఒకసారి ఢిల్లీ వెళ్తానని చెప్తున్నారాయన. కొత్తగా నియమితుడైన ఏఐసిసి పరిశీలకుడు వీరప్ప మొయిలీ కూడా ఇదే సూచన చేశాడట. ఈ పదవుల భర్తీని

పాల్వాయికి ఆనం చురక!

ప్రత్యేక తెలంగాణా అంశాన్ని పదేపదే పలవరించే పాల్వాయి గోవర్ధన్ రెడ్డి కోస్తాంధ్రాతో వియ్యం అందబోతున్నాడు. తనకుమార్తెకు నెల్లూరు జిల్లా వీరంపల్లి గ్రామానికి చెందిన ఒక భూస్వామి కుటుంబంతో సంబంధం చేస్తున్నారాయన. ఈ విషయమై నెల్లూరు మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి, ఆయనకు సరదా సంభాషణ నడిచింది మొన్నకరోజు. గోవర్ధన్ రెడ్డిగారూ, మీరిక తెలంగాణా గురించి మాట్లాడితే ఒప్పుకోము, మాట్లాడే ముందు మీ కుమార్తె కోస్తాలో ఉందని గుర్తుంచుకోండి అని చురక అంటించాడు రామనారాయణరెడ్డి. సరదాకే అయినప్పటికీ, దానితో ఉలిక్కిపడిన పాల్వాయి, అది అదే ఇది ఇదే అని చెప్పి అక్కడ నుంచి దూరం వెళ్లిపోయారు.



గోవర్ధన్‌రెడ్డి తెలంగాణా కాం

కొరవ 3వ పేజీలో

> తామంతా ద్వేషించే ప్రత్యర్థికి తమ స్వంతదిగా భావించే ప్రభుత్వం అంత భారీ నజరానా బహుకరించడం కాపు కులస్తులు జీర్ణించుకోలేక పోతున్నారు.

దది. నేతలు, రాజకీయాలలో ఉండే వారే కాక, సాధారణస్థాయి కాపు కుటుంబాలలో కూడా తీవ్రమైన క్రోధావేశాలు పెల్లుబికాయి. వంగవీటి రంగా హత్యజరిగి ఇరవై ఏళ్లు దాటిపోతున్నా ఈ ప్రాంతాలలో ఆయన అనుచరగణం ఇంకా చెప్పుకోదగిన స్థాయిలో చురుకుగా ఉంది. వారందరూ దేవినేని నెహ్రూను శత్రువుగా చూస్తుంటారు. ఇరవైఏళ్లు గడిచినా వారిమనసులలో ఆ గాయం ఇంకా పచ్చిపుండు వలె సల్పుతూనే ఉంది. తామంతా ద్వేషించే ప్రత్యర్థికి, తమ స్వంతదిగా భావించే ప్రభుత్వం అంత భారీ నజరానా బహూకరించడం వారు జీర్ణించుకోలేక పోతున్నారు.

సహజంగానే ఈ ఒత్తిడి శాసనసభ్యుడు వంగవీటి రాధాకృష్ణ మీద పడింది. కాపు కులం పెద్దలందరూ అతడిని చుట్టుముట్టి, నువ్వేమి చేస్తున్నావని నిలదీశారు. వారికి సమాధానం చెప్పడం అతడి తరం కాలేదు. నిజానికి గతకొంత కాలంగా వంగవీటి రాధాకృష్ణ, దేవినేని నెహ్రూ సత్సంబంధాలు నెరపుతున్నారు. ఇద్దరూ వైఎస్ వర్గీయులు కావడంతో, ఎదురు పడినప్పుడల్లా బాబాయ్... అబ్బాయ్...

కొరవ 14వ పేజీలో

మంత్రి పదవుల కోసం ప్రయత్నం చేసి, నిరాశ చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు నోరూరించే తాయిలం ఇస్తున్నాడు ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి. ఎన్నికలు జరిగి మూడున్నర సంవత్సరాలు గడిచి పోయాయి. అందర్నీ పదవులతో సంతృప్తిపరచడం వీలయ్యేపని కాదు. కొంత మందికి నిజంగా అర్హత ఉన్నా మంత్రిత్వ అవకాశం ఇవ్వలేక పోయాము. వారిని

ఎమ్మెల్యేలు అడిగితే లేదంటానా?

ఏదోఒక రకంగా సంతృప్తి పరచడం నా బాధ్యత. అందువల్ల మంత్రిత్వం తప్ప వారు ఏదికోరితే అది ఇవ్వాలని నిర్ణయించుకొన్నానని చెప్తున్నాడు ముఖ్యమంత్రి. ఈ కోవకు చెందిన ఎమ్మెల్యేలను ఒకరొకరిగా పిలిచి, నీకేపని కావాలో అడుగు. ఎక్కడైనా భూ కేటాయింపు, పట్టణ గరిష్ట పరిమితి చట్టం క్రింద మినహాయింపు, పెద్ద కాంట్రాక్టువని, ఇతరత్రా ఏదైనా పైరవీ... నీకు పది రూపాయల దబ్బు వచ్చే పని ఏదైనా అడుగు చేసి పెడతా, రూల్సు గీల్సు అని భయపడబాకు, నీకు తెలియకుంటే ఎవరినైనా అడిగి ఏదోఒక పని వెతుక్కో, ఆ పని ఢిల్లీలో జరగాల్సి ఉన్నా ఫర్వాలేదు, నేను చేసి పెడతా అని వివరంగా చెప్తున్నాడాయన. విజయవాడ ఎమ్మెల్యే దేవినేని నెహ్రూ చూడండి, ఎంతగా లాభపడ్డాడో, మీకు అదే స్థాయి పనిచేసిపెడతా అని నమ్మబలుకుతున్నాడట. ముఖ్యమంత్రి అంత ఉదారంగా తమను పదిరూకలు పోగేసుకోమని చెప్తుండడం చూసి ఎమ్మెల్యేలకు మతిపోతున్నది. వారి దృష్టిలో ఆయన వరాలిచ్చే దేముడి వలే కన్పడుతున్నాడు. ఇంతగొప్ప మనిషిని మేమెప్పుడూ చూడలేదని ఉబ్బితబ్బిబ్బు అవుతున్నారు వారు. ఆయన గదినుంచి బయటకు వచ్చిన ప్రక్షణం నుంచి కన్పడిన వారినల్లా, మాకు పదిరూకలు వచ్చే పని ఏదైనా ఉంటే చెప్పుండని ప్రాథేయపడుతున్నారు.

70 ఏళ్లక్రితం ఈ వారం

నెల్లూరు ఎలక్ట్రిసిటీ తగాదా

నెల్లూరు మునిసిపాలిటీ వారికిని, ఎలక్ట్రిసిటీ కంపెనీ వారికినీ అనేక తగాదాలు కలిగి వుండెను. అగ్రిమెంటు ప్రకారం 1937 ఏప్రెలు నెల 1వ తేదీ నాటికి టౌనులో వుండే దీవములను 624 దీవములుగా మార్చవలసి యుండెను. కాని వారు 289 దీవములు మాత్రమే మార్చిరి. ఇంకా 355 దీవములు మార్చవలసి వున్నది. ఈ పరిస్థితులలో 10-3-32 తేదీ గల మాడల్ ప్రకారము అసలు అగ్రిమెంటునే సవరించుకొనమని ప్రభుత్వం వారు సలహా ఇచ్చిరి. పాత అగ్రిమెంటు ప్రకారం దీపములకు గాను పవర్ అండ్ లైట్ కంపెనీ వారికి మునిసిపాలిటీ సంవత్సరానికి రు.10వేలు కట్టవలయును. ఈ మాడల్ అగ్రిమెంటు ప్రకారం దీపానికి రు.2ల వంతున 15వేలు కట్టవలసి యుండును. ఇందువలన మునిసిపాలిటీకి విశేష నష్ట మేర్పడును.

19-11-1937

పేజీలు: 8 వెల: 0-1-0

పురుష వేషమునస్త్రీ పట్టుబడుట

మద్రాసు మెరీనా బీచిలో 16వ తేదీ రాత్రి 10గంటలకు పార్వతి అను నామె 21ఏండ్ల యువతి తల క్రాపు చేయించుకొని, జుబ్బా పంచె ధరించి, ఒక తుండు గుడ్డ తలపాగ వలె ధరించి పురుషుని వేషములో 27 ఏళ్ల యువకునితో కూడ నుండగా గస్తీ తిరుగు పోలీసులు పట్టుకొని అరెస్ట్ చేసిరి.

హరిజన సేవ చేసిన యువకుని మరణం

అస్సాం రాష్ట్రంలో సిల్హెట్ జిల్లాలో బ్రాహ్మణ యువకుడొకడు కాంగ్రెస్ సేవ చేయుచు హరిజనోద్ధరణ యందు ఎక్కువ కృషిచేయుచుండుట వలన ఇతను అకాల మృత్యువాత బడినపుడు తన బంధువులు కూడా ముట్టుకొనలేదు. తుదకు కాంగ్రెస్ ప్రచారకులు దహనము చేసిరి.

తెలుగు పత్రికకు జేజేలు

ప్రజాస్వామ్యవ్యవస్థ సక్రమ మనుగడకు పత్రికా స్వాతంత్ర్యం ప్రాణవాయువు వంటిది. పత్రికల అణచివేత వైఖరి అవలంభించిన మరుక్షణం ఆ ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి మంగళం పాడినట్లే లెక్క. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, ఆయన ప్రభుత్వం అనుసరిస్తున్న ధోరణులు పూర్తి స్థాయి ఫాసిస్ట్ పోకడను ప్రతిఫలింప చేసున్నాయి. తమ మాట వినని వారిని, తాము తన అంటీ తందాన అనని వారిని దౌర్జన్య పూరితంగా లొంగదీసుకోవడానికి ప్రయత్నించడం, అందుకోసం క్రూరమైన పోలీస్ బలగాన్ని ప్రయోగించడం, అధికార యంత్రాంగం సమస్తాన్ని అణచివేత చర్యలకు వినియోగించడం ఫాసిస్టు పోకడలు కాక, మరేమి అవుతాయి. 1975నాటి ఎమర్జెన్సీ రోజులను మరొకసారి గుర్తుకు తెస్తున్నాడు ముఖ్యమంత్రి. తనను, తన ప్రభుత్వాన్ని ఎవరు విమర్శించినా భరించలేక పోతున్నారాయన. తానేదో కారణ జన్ముడన్నట్లు, తాను చేసేవన్నీ మంచి పనులైనట్లు, తన చర్యలను తప్పు పట్టడానికి ఎవరికీ అధికారం లేనట్లు భావిస్తున్నాడు. ఆయనలో అసహనం పత్రికా స్వాతంత్ర్యం మీద దాడిగా రూపాంతరం చెందుతున్నది.

ఇంత కఠినమైన, సంకట ప్రాయ పరిస్థితులలో తెలుగు పత్రికలు ప్రదర్శిస్తున్న తెగువ, తెంపరితనం, సాహసం, తిరుగుబాటు ధోరణి అబ్బురపరుస్తున్నాయి. ఒక జీవిత కాలం పాటు తాను సంపాదించుకున్న ఆస్తిపాస్తులు, పేరు ప్రతిష్టలు మట్టి కొట్టుకపోయే ప్రమాదం కళ్ల ముందు కదలాడుతున్నా ఏ మాత్రం లెక్క చేయకుండా ఈనాడు దినపత్రికను ముఖ్యమంత్రికి ఎదురు నిలుపుతున్నాడు రామోజీరావు. అంత ఆర్థిక స్థోమత, మందీ మార్బలం లేని వాడైనప్పటికీ, తన మీద ఎన్ని దాడులు జరుగుతున్నా అధైర్య పడకుండా ఆంధ్రజ్యోతి దినపత్రికను సాహసోపేతంగా నిర్వహిస్తున్నాడు వేమూరి రాధాకృష్ణ. పత్రికా స్వాతంత్ర్యం కోసం ఆ రెండు పత్రికలు, ఈ రెండు యాజమాన్యాలు జరుపుతున్న పోరాటం; ఆ స్ఫూర్తితో జైలుకు వెళ్లడానికి కూడా సిద్ధపడిన ఆంధ్రజ్యోతి, ఆంధ్రభూమి పత్రికా విలేకరుల తెగువ ప్రశంసనీయమైనవి.

వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వంటి ఫాసిస్ట్ పాలకులకు చివరలో ఏ గతి పడుతుందో ఏ చరిత్ర పుస్తకం చదివినా తెలిసి పోతుంది. ప్రజలు కన్నెర్రచేస్తే, ఇటువంటి పాలకుల పోలీస్ బలగం, అధికార మదం అర నిముషంలో ఆవిరైపోతాయి. ఆ గుణపాఠం అనుభవంలోకి వచ్చిన తర్వాత ఎంత వగచినా ప్రయోజనం వుండదు.

తెలుగు పత్రికల పీక నొక్కడానికి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం గత మూడేళ్లుగా చేస్తున్న దుష్ట ప్రయత్నాలు పరాకాష్టకు చేరుకొన్నాయి. ఇప్పటి వరకు యాజమాన్యాలను భయపెట్టి, ఆర్థికంగా ఇబ్బంది పెట్టి, ఆస్తులు హరించి, నష్టాల పూలిలోకి నెట్టి తమ దారికి తెచ్చుకోవడానికి కుట్ర పన్నిన ప్రభుత్వం, ఇప్పుడు విలేఖరుల మీద దాడి మొదలు పెట్టింది. కర్నూలు జిల్లాకు చెందిన ఆంధ్రజ్యోతి, ఆంధ్ర భూమి విలేఖరులపై తప్పుడు కేసులు మోపి, జైలుకు పంపడం అందులో ఒక భాగంగా భావించాలి. ఆ ఇద్దరు విలేఖరులు చేసిన నేరం, ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అదుపుతప్పి పోతున్న అవినీతిని వెలికి తేవడం. స్వర్గీయ విజయ భాస్కర్‌రెడ్డి స్వగ్రామమైన లద్దగిరి గ్రామ కార్యదర్శి ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో పెద్ద ఎత్తున చేతివాటానికి పాల్పడుతున్నాడని తెలియడంతో, విలేఖరులు వలపన్నారు. అతడికి లంచం ఇచ్చి ఇళ్ల కేటాయింపు ఖాళీ పత్రంపై సంతకం తీసుకున్నారు. సంచలనం కోసం లబ్దిదారులుగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, మంత్రి మారెప్ప, ఎమ్మెల్యే శిఖామణి, సినీ నటుడు నాగార్జున పేర్లు వ్రాసి పత్రికలలో ప్రచురించారు. ఒక విధంగా చిన్న స్థాయి స్టింగ్ ఆపరేషన్ ఇది. అవినీతిని వెలికి తీయడానికి పత్రికలు, టివి ఛానళ్లు ఇటువంటి పోకడ అవలంభించడం చాలా సందర్భాలలో జరుగుతున్నది. అయితే ఈ వార్తతో ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చిందని, ఇందిరమ్మ ఇళ్ల పథకం నిజస్వరూపం వెల్లడైందని భావించిన ప్రభుత్వం, ఆ కక్ష విలేఖరుల మీద ప్రదర్శించింది. ప్రభుత్వ ఉద్యోగికి లంచం ఇవ్వడం, మోసపూరితంగా తెల్ల కాగితాల మీద సంతకాలు పెట్టించుకోవడం, వున్నతస్థానాలలో వున్న వ్యక్తులకు అప్రతిష్ట తేవడం వంటి నేరాల మీద వారిపై కేసులు పెట్టి, బెయిల్ దరఖాస్తు చేసుకునే అవకాశం కూడా లేకుండా దీపావళి సెలవలలో జైలుకు పంపారు. దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా వుధృతమైన ఆందోళన వ్యక్తమైనా లెక్క చేయలేదు. మీరెంత అరచి గీపెట్టినా మా ధోరణి మారదని ఖండితంగా చెప్పాడు ముఖ్యమంత్రి. కేసులు ఎత్తి వేయడం కుదరనే కుదరదని తేల్చి చెప్పాడు. చివరకు శాసన సభలో ప్రతిపక్షాలు తీవ్రస్థాయి నిరసనకు దిగి, సభను బహిష్కరించడంతో విధిలేక జైలులో వున్న వారిని బెయిల్ మీద విడుదల చేయడానికి మాత్రం అంగీకరించాడు. మొదట మొదట హోంమంత్రి జానారెడ్డి ఇది కర్నూలు జిల్లా పోలీస్ అధికారుల అత్యుత్సాహమని తప్పించుకోజూశాడు. కానీ ముఖ్యమంత్రే స్వయంగా కేసు విరమించే ప్రసక్తి లేదని ప్రకటించడంతో నిజం దానంతట అది వెల్లడైంది.

50 ఏళ్లక్రితం ఈ వారం

6మైళ్లు సైకిల్ తొక్కిన కలెక్టర్

సూళ్లూరుపేటలో వరద బాధితులను చేరుకోవడానికి కలెక్టర్ మొహిబుల్లా 6మైళ్లు సైకిల్ తొక్కారు. ఈ వయస్సులో తన ఆరోగ్యాన్ని గూడా లెక్క చేయకుండా వీరు యింత శ్రమ తీసుకొని వరద బాధితులను ఆదుకొనడం ప్రశంసనీయం గదా!

ప్రవాహంలో పదిమైళ్లు

నాదెళ్లవారిపాళెంద్రిగ నుండి ఒక గర్భవతి ప్రవాహంలో కొట్టుకొని పోయి, 10మైళ్ల క్రింద కుదిరివర్ధ చెట్టుపట్టుకొని నిలిచిందట. తర్వాత ఆమెను సూళ్లూరుపేట హాస్పిటల్లో చేర్చగా సుఖంగా ప్రసవించిందట.

15-11-1957

పేజీలు: 12 వెల: 12నయాపైసలు

వింతలు - విశేషాలు

వెల్లువల విషాదంలో గూడా వింతలు, విశేషాలు జరిగాయి.

* ఒక కుటుంబం రక్షణార్థం గడ్డివామి మీద చేరిందట. గడ్డివామి ప్రవాహంలో కొట్టుకొని పోతుంటే, ఒక స్త్రీ ఆ వామి మీదనే ప్రసవించిందట. బిడ్డ బోయినా, ఆమె, తక్కిన అందరూ సుఖంగా వున్నారట.

* సూళ్లూరుపేట టవున్‌లో ఒక స్త్రీ, తన బిడ్డతో గూడా యింటి దూలం ఎక్కి కూర్చున్నదట. కానీ తూగిందో ఏమో, ఆ బిడ్డను వదలివేయగా, ప్రవాహంలో కొట్టుకొని పోయిందట.

* కేంద్ర రక్షణ శాఖ ఉప మంత్రి రఘురామయ్య కొరకు వచ్చిన ఒక యువ మిలిటరీ ఆఫీసరు కాళంగిలో ఈదుతూ మరణించాడట. అతను ఈతలో ప్రవీణుడట గూడా. ప్రవాహ వుధృతం ఎంత ఎక్కువగా వుండినదో ఈ సంఘటన తెల్యుతుంది.

వరద బాధితులను ఆదుకొన్నదెవరు?

జిల్లాలో వరద బాధితులను మహాబాగా ఆదుకొన్నట్లు మంత్రులు, జిల్లా అధికారులు ప్రకటించారు. దేనికీ లోటు లేకుండా చేసామన్నారు. బోగోలు మండలంలోని పెద్ద గ్రామం ముంగమూరు జలదిగ్బంధనంలో చిక్కుకొంటే అక్కడి ప్రజలను దేవుడే రక్షించాడు. మూడు రోజులు తిండిలేక మాడవలసి వచ్చింది. హెలికాప్టర్ వేసిన పొట్లాలతో ఎందరి ఆకలి తీరింది. చనిపోయిన ఆత్మీయులను సైతం ఇంటి లోగిళ్లలో పూడ్చుకోవాల్సిన పరిస్థితి కంటే బాధాకరమైన విషయం ఇంకొకటి వుంటుందా? తూతూ మంత్రపు పరామర్శలు తప్ప కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సామాన్యుల గూర్చి పట్టించుకొనే వారు లేకుండా పోయారు.

పి.వెంకయ్య ముంగమూరు

సెక్స్ ఎడ్యుకేషన్‌తో ఎయిడ్స్ దూరం

భార్యాభర్తల శృంగార కలాపాలలో పరస్పరం సహకరించుకొంటూ, ప్రోత్సహించు కొంటూ, స్వేచ్ఛగా నవ్వుకుంటూ చనువుగా మెలగగలిగితే రోజురోజుకూ శృంగార మాధుర్యం అధికమవుతుంది. అటువంటి దంపతులలో వివాహేతర శృంగారం దాదాపుగా అసంభవం. దురదృష్టమేమిటంటే సమాజ పోకడల కారణంగా ఇద్దరూ డాక్టర్లయిన దంపతులు కూడా శృంగారంలో చనువుగా మెలగలేరు. సెక్స్ అండ్ మెరైటల్ కౌన్సిలింగ్ పొందిన దంపతులు మాత్రం హైన చెప్పిన విధంగా చనువుగా శృంగారంలో పాల్గొంటారు.

డా॥ఇ.రాజగోపాల్‌రెడ్డి నెల్లూరు

శాసనసభలో చర్చల తీరుమారాలి

రాష్ట్ర శాసనసభలో ప్రజాసమస్యలు చర్చించడం మాని వ్యక్తిగత దూషణలకు ఎక్కువ సమయం కేటాయిస్తున్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు దొందూ దొందే. రాజశేఖర్‌రెడ్డి, చంద్రబాబు తల్లిని దూషించడం, నోర్ముయ్ అనడం ఏ రకంగా చూసినా సమంజసం కాదు. అదే విధంగా వ్యవసాయం దండగన్న చంద్రబాబు వరి, మొక్కజొన్న, చెరకు మద్దతు ధరలపై అసెంబ్లీని స్తంభింప చేయడం పచ్చి అవకాశవాదం. శాసన సభ గౌరవం పెంచే సభ్యులు తగ్గిపోతున్నారు. సరైన ప్రతినిధులను ప్రజలు ఎన్నుకోక పోవడంవల్లే ఈ ఇబ్బందులన్నీ వస్తున్నాయి.

డాక్టర్ కె.పెంచలయ్య కొడవలూరు

జనవాణి

దుస్థితిలో పాదలకూరు బస్టాండ్

పొదలకూరు మండల కేంద్రం. ఎన్నో గ్రామాలకు ముఖ్య కూడలి. కానీ ఈగ్రామంలోని బస్టాండ్ దుస్థితిలో వుంది. బస్సులోని ప్రయాణీకులు పొరపాటున కూడా బస్టాండ్‌లో దిగలేని పరిస్థితి. బస్టాండ్ మొత్తం బురద, గుంటల మయం. వర్షాలు పడి నిలిచిపోయి రెండువారాలైనా ఇంకా బస్టాండ్ బాగుపడలేదు. పొదలకూరు, రాపూరు నియోజకవర్గ పరిధిలోని గ్రామం. సమాచార మంత్రి రామనారాయణరెడ్డి ప్రాతినిధ్యం వహించే చోట బస్టాండ్ ఈ విధంగా వుంటే ఎలా? తక్షణం బస్టాండ్‌లో పరిస్థితుల మెరుగుకు చర్యలు తీసుకోమనవి.

షేక్.మహబూబ్ బాష కలిచేడు

నర్రవాడలో విద్యుత్ కోత

ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం నర్రవాడలో వెంగమాంబ కొలువై వుంది. ప్రతిరోజూ అమ్మవారిని సందర్శించను వందల సంఖ్యలో భక్తులొస్తారు. వీరిలో కొందరు దేవస్థానంలో రాత్రిపూట నిద్ర చేస్తారు. ధర్మకాలి రాత్రివేళల్లో గాలికొట్టినా, చినుకులు పడినా విద్యుత్ నిలిచిపోతుంది. దీంతో తెల్లవార్లూ భక్తులకు జాగారం తప్పడం లేదు. దేవస్థానంలో జనరేటర్ ఏర్పాటుకు నిర్వాహకులు శ్రద్ధ తీసుకొంటే భక్తులు సంతోషిస్తారు.

షేక్.హుస్సేన్ నర్రవాడ

నెల్లూరు ముచ్చట్లు

[illegible]

నేదురుమల్లికి భద్రత పెంపు

తన భద్రత విషయమై ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మాజీ ముఖ్య మంత్రి నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి ఆరో పించడంతో అధికారుల్లో మార్పు కనిపించింది. 12,13,14తేదీల్లో ఆయన నెల్లూరు పర్యటనను పురస్కరించుకొని నాలుగు బుల్లెట్‌ప్రూఫ్ కార్లను పోలీ సులు ఏర్పాటు చేశారు. ఏ కారులో జనా ర్దన్‌రెడ్డి ఎక్కారన్నది గోప్యంగా ఉం చారు. ఆయన సందర్శించిన ప్రాం తాల్లో ముందుగా బాంబ్‌స్క్వాడ్ ముమ్మర తనిఖీ చేసింది. ఎస్కార్ట్‌తోపాటు అద నంగా మరో 20మంది పోలీసులు ఆయన భద్రతావిధుల్లో పాల్గొన్నారు.

ఎసిబికి చిక్కిన రామలింగం

కావలిలో డిప్యూటీ డిఇవోగా కెరీర్ ఆరంభించి నెల్లూరు ఇన్‌ఛార్జి డిఇవోగా చాలారోజులు పనిచేసి అయ్యోరమ్మలను వేపుకతిన్న ప్రబుద్ధుడు మువ్వా రామలింగం కాలం కలసిరాక గుంటూరులో ఎసిబికి దొరికిపోయాడు. తాడేపల్లిలోని అరవింద్ ఇంగ్లీషు మీడి యం హైస్కూలు కరస్పాండెంట్ చాగంటి చంద్రశేఖర్‌రెడ్డి వద్ద 50వేలు లంచంతీసుకొంటుండగా నెల్లూరు ఎసిబి డిఎస్పీ చౌదరి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొన్నారు. వయస్సు తక్కువైనా రామలింగానికి విద్యాశాఖలో లొసుగు లన్నీ తెలుసు. పనిచేసిన ప్రతిచోట అవినీతి, అక్రమాలకు పాల్పడ్డా ఒం గోలు, చిత్తూరు, పాడేరు, గుంటూరు జిల్లాలకు డిఇవోగా ఆయన పనిచేయ గలిగాడు. రామలింగానికి ఆదాయానికి మించిన ఆస్తులున్నాయా అనేవిషయమై నెల్లూరు కొండాయపాళెంగేటు వద్ద గల ఆయన స్వగృహాన్ని సైతం ఎసిబి అధి కారులు తనిఖీ చేశారు.

సింహపురినా... చెత్తపురినా?



నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని పలువీధుల్లో చెత్త తొలగించకపోవడంతో పేరుకొనిపోయివుంది. చెత్త తొట్లదగ్గర పందులుచేరి నానాగలీజు చేస్తున్నాయి. చిన్నబజారు, పెద్దబజారు, జెండావీధి, కోటమిట్ట, పొగతోట వంటి ప్రధాన ప్రాంతాల్లో వివరీతంగా పేరుకపోయిన చెత్తను తొలగించకపోవడంతో ఆప్రాంతాల్లో నడవలేని పరిస్థితి. రాత్రుళ్లు దోమలమోత జాస్తిగా ఉంది. ఎమ్మెల్యే, కమిషనర్ కలసి నెల్లూరును సుందరసింహపురి తర్వాత చేద్దురు...ముందు చెత్తపురి కాకుండా చూడండి.

చేతులెందుకు కట్టుకోవాలి?

కలెక్టర్,ఎస్పీలు జిల్లాలో పెద్దఅధి కారులు. వీరి వ్యవహారశైలిపై అందరి కళ్లుంటాయి. ఇటీవల జిల్లాలో రాష్ట్ర మంత్రుల పర్యటన, వారు నిర్వహించిన సమావేశాల్లో కలెక్టర్ రవిచంద్ర, ఎస్పీ మల్లారెడ్డి చేతులు కట్టుకొని ఒద్దికగా నిలబడడమో, కూర్చొని ఉండడమో టీవిల్లో, పత్రికల్లో చూసిన ప్రజలు అవాక్కయ్యారు. ఈవిషయమై అందరూ మాట్లాడుతున్నారు. స్వతంత్ర్య వ్యక్తిత్వం గల అధికారులుగా కలెక్టర్, ఎస్పీలు పేరుగాంచారు. కానీ ఎందుకిలా ప్రవ ర్తిందారన్నదే అర్థం కావడంలేదు.

చెత్తతొట్టెలో పురిటిబిడ్డ

నెల్లూరు జూబ్లీ ఆసుపత్రి సమీ పంలోని చెత్తతొట్టెలో 13తేదీ ఓ పసికం దును గుర్తించారు. మధ్యాహ్నం 1.30 ప్రాంతంలో చెత్తతొట్టె నుంచి ఏడ్పు వినిపించడంతో అటువైపుగా వెళ్తుండిన బేల్దారుకూలీ బిడ్డను చూసి ఎత్తుకెళ్లి ఆసుపత్రి వైద్యులకు అప్పగించాడు. ముక్కుపచ్చలారని ఈబిడ్డకు తల్లెవరో? తొమ్మిదినెలలు కడుపులో మోసిన మమ కారం కాదని చెత్తతొట్టెలో ఎందుకు పడేసింది?

సానుభూతిపరులపై నిఘా!

జిల్లాలోని మావోయిస్టుపార్టీ సానుభూతిపరులు, వివిధ ప్రజా సంఘాలపై పోలీసులు నిఘా పెట్టారు. జిల్లాలో బహిరంగంగా మావోయిస్టుల కదలికలు లేనప్పటికీ, రాష్ట్రంలోని పలుప్రాంతాల్లో విధ్వంసానికి నెల్లూరు నుంచే రూపకల్పన చేస్తున్నారని ఇంట లిజెన్స్ పోలీసులకు సమాచారం అంద డంతో పోలీసులు అప్రమత్తమయ్యారు.

పోలీసులు ఫోన్ల బకాయి 50లక్షలు!

పోలీస్‌శాఖ, బిఎస్ఎన్ఎల్‌కు 50లక్షల రూపాయలమేర టెలిఫోన్ బిల్లులు బాకీపడింది. కొత్తఎస్పీ మల్లా రెడ్డి వివిధ పోలీస్‌స్టేషన్ల టెలిఫోన్ బిల్లులు చూసి ఆశ్చర్యపోయారట. 20 నుంచి 30వేలకు మించి బిల్లులొచ్చిన స్టేషన్లకు ఎస్ఐల జీతాల నుంచి వీటిని తీసుకొంటామనడంతో ప్రస్తుతం పోలీస్ శాఖలో చర్చనీయాంశమయ్యింది.

జడ్పీకాలనీలో మళ్లీచోరి

నెల్లూరు పొదలకూరు రోడ్డులోని జడ్పీకాలనీలో వరుసదొంగతనాలు ఆగ డం లేదు. ఈ వారంలోనూ మరోచోరి జరిగింది. రియల్‌ఎస్టేట్ వ్యాపారి గోపాల్‌రెడ్డి ఇంట్లో దొంగలుపడి 10లక్షల రూపాయల విలువచేసే బంగా రునగలు, నగదు దోచుకెళ్లారు. దోపిడి జరిగిన సమయంలో గోపాలరెడ్డి కుటుంబసమేతంగా వేరే ఊరికి వెళ్లారు. ఐదవనగర పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జిల్లా ప్లానింగ్ కమిటీ సభ్యునిగా వైవి.రామిరెడ్డి

జిల్లా ప్లానింగ్ కమిటీలో నలు గురు సభ్యులను ప్రభుత్వం నామినేట్ చేసింది. తెలుగుయువత మాజీ అధ్య క్షుడు, ప్రస్తుతం సర్వేపల్లి ఎమ్మెల్యే ఆదాలప్రభాకర్‌రెడ్డి అనుచరుడు వైవి. రామిరెడ్డి, కనిగిరి మాజీ ఎమ్పీపి ఎంవి. రామిరెడ్డి, వెంకటగిరికి చెందిన నక్కా వెంకటేశ్వరరావు, కోవూరుకు చెందిన అబ్దుల్‌ఖాదర్ వీరిలో ఉన్నారు.

రంగడికి కర్ణపత్రాలు

నెల్లూరు తల్పగిరి రంగనాథ స్వామికి మద్రాస్ వాస్తవ్యులు డాక్టర్ వెంకటేశ్వరరెడ్డి, డాక్టర్ శైలజ దంప తులు లక్షరూపాయల విలువచేసే వెం డితో చేసిన రాళ్లపొదిగిన కర్ణపత్రాలు రెండు కానుక ఇచ్చారు. ఈ రెండు కర్ణ పత్రాలను ఆలయ ఛైర్మన్ ప్రత్తి రవీంద్రబాబుకు అందించారు.

వెయ్యి రూపాయల దొంగనోట్లు!

సర్వేపల్లి నియోజకవర్గ పరిధి లోని ఇందుకూరుపేట, వెంకటాచలం, ముత్తుకూరులలోని బ్యాంకుల్లో విరివిగా వెయ్యిరూపాయల నకిలీ కరెన్సీ చలా మణి అయిపోతుంది. సర్వేపల్లి బ్యాం క్‌లో సొమ్ము డ్రా చేసుకొన్న వ్యాపారి ఒకరు నకిలీ వెయ్యిరూపాయల నోటు గుర్తించి తిరిగి బ్యాంక్‌సిబ్బందికి ఇచ్చే శారు. కృష్ణపట్నం పోర్టు నిర్మాణాన్ని దృష్టిలో పెట్టుకొని వేలాదిగా జరుగు తున్న భూముల క్రయ,విక్రయాల్లో నకిలీ కరెన్సీ చేతులు మారిపోతుంది. గతంలో 500రూపాయల నకిలీ కరెన్సీ జిల్లాలో చలామణిలో ఉన్నా వెయ్యిరూపాయలు కనపడడం ఇదే ప్రథమం. జనం డబ్బులు తీసుకొనే సమయంలో నోట్లను గమనించి తీసుకోవడం ఉత్తమం.



నెల్లూరు డివిజన్ ఉప విద్యాశాఖాధికారిగా పదవీ విరమణ చేసిన పులిమి వెంకటరమణారెడ్డి దంపతులను సన్మానిస్తున్న డిఇఓ భార్గవ, ఎఎంఓ మనోహర్‌రెడ్డి తదితరులు.

ఉచిత జ్యోతిషశాస్త్ర బోధనా తరగతులు!

నెల్లూరీయుడు జ్యోతిషశాస్త్రంలో పేరెన్నికగన్న స్రష్ట పిఎం గోపాలా చారి, పొగతోటలోని తన శ్రీమహా గణపతి జ్యోతిర్విద్యా పరిశోధనా సంస్థ ప్రాంగ ణంలో ఉచిత జ్యోతిషశాస్త్ర బోధనా తరగతులు నిర్వహిస్తున్నారు. డిసెంబర్ నెల మొదటివారంలో ఇవి ప్రారంభ మవుతాయి. అభిరుచి ఉన్న వారు డిసెంబర్ 1తేదీలోగా తమ పేర్లను పరి శోధనాసంస్థలో నమోదు చేసుకోమం టున్నారు.

బాలల సభ

బాలలదినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని నెల్లూరు మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో నవం బర్14న చిన్నారుల సభ జరిగింది. స్కూల్‌కాంప్లెక్స్ స్థాయిలో గతంలో జరిగిన వివిధ పోటీల్లో గెలుపొందిన బాలబాలికలకు మండల స్థాయిలో వ్యాసరచన,వక్తృత్వ పోటీలు, క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహు మతులను అందజేశారు. ఈ సంద ర్భంగా జరిగిన చిన్నారుల సభలో బాల బాలికలు మాట్లాడుతూ స్వేచ్ఛా యుత వాతావరణంలో ఆటపాటలతో కూడిన విద్యావిధానం కావాలన్నారు. ఈ కార్య క్రమంలో ఎస్ఎస్ఏ ప్రాజెక్టు అధికారి యుగంధర్‌కుమార్, ఎంఇవో నరసయ్య, ఎఎంవో మనోహర్‌రెడ్డి, రమేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మరణం

మాజీముఖ్యమంత్రి, విశాఖపట్నం ఎమ్పీ నేదురుమల్లి జనార్దనరెడ్డి సోదరి దివంగత గండవరం ఆదినారాయణరెడ్డి సతీమణి సరోజనమ్మ 12తేది నెల్లూ రులో మరణించారు. ఆమె గత కొంత కాలంగా అస్వస్థులై వుండినారు. సోదరి మరణవార్త వినగానే హుటాహుటిన జనార్దనరెడ్డి దంపతులు, ఆమె మరో సోదరుడు పద్మనాభరెడ్డి నెల్లూరు వచ్చారు. 13తేది అంత్యక్రియలు, 14తేది కర్మ క్రతువులు జరిగాయి. ఆమె ఏకైక సంతానం గండవరం మధుసూధన్ రెడ్డి: సోదరిని కోల్పోయిన జనార్దనరెడ్డి, తల్లిని కోల్పోయిన మధుల కుటుంబా లకు మా సానుభూతి.

ఆనం చురక

మొదటి పేజీ తరువాయి

గ్రెస్ వాదులలో సీనియర్. కదల్చడా నికి కాలు సహకరించకపోయినా, కాం గ్రెస్ జాతీయ రాజకీయాలను కదిలించే శక్తిని మాత్రం నిలబెట్టుకొంటూ వస్తున్న కేంద్ర మానవవనరుల మంత్రి అర్జున్ సింగ్‌కు చాలా సన్నిహితుడు. ఆయ నతో కలసి కొంతకాలం తివారి కాం గ్రెస్‌లో కాపురం చేసి వచ్చాడు కూడా. ఇంత అనుభవం వున్నా గత ఎన్నికలలో ఆయనకు టిక్కెట్ రాలేదు. టిఆర్ఎస్ పొత్తు లెక్కలలో ఆయన టిక్కెట్ కాకె త్తుక పోయింది. ఇటీవలనే శాసనమం డలి సభ్యత్వం సంపాదించుకున్నాడు. తెలంగాణా విషయంలో వివరీత వ్యాఖ్యలు చేయడం ఆయనకలవాటు. ఈమధ్య వరికి వెయ్యిరూపాయల మద్దతుధర విషయంలో కూడా కాంగ్రె స్‌ను ఇరకాటంలో పెడుతూ మాట్లా డాడు. అంత వివాదాస్పదుడు కాబట్టే, ఆనం రామనారాయణరెడ్డి ఈ చురక అంటించినట్లున్నాడు.

బంగారం స్పెషల్ ఆఫర్
BIS 916 హాల్‌మార్క్
బంగారు ఆభరణములపై
సవరకు రూ.400 తగ్గింపు
గ్రాముకు రూ.50 తగ్గింపు
డైమండ్స్‌పై 7% తగ్గింపు
గోల్డ్ ప్యాలెస్
మండపాలవీధి, నెల్లూరు.
"త్వరలో ప్రారంభం"
నెల్లూరులో దక్షిణాంధ్రలోనే
మరొక అతిపెద్ద గోల్డ్ షాపింగ్ మాల్
★ జిల్లా పరిషత్ ఆఫీసు సెంటర్ ★

అమ్మ ఫర్నిచర్స్
"A House of Life style furnitures"
All Credit Cards Accepted

ఒంగోలు, ఆదిత్య ద్వారకాతిరుమల, కావలి, తాళ్లూరు, బుచ్చి, ప్రకాశం, రాపూరు, ... ఆటోల లో ... మరియు నెల్లూరులోని
అన్ని బ్రాంచీలలో షాపులు కొనబడును
సెల్: 94412 42452, 94471 10642

ఉచిత విద్య
రజక, నాయిబ్రాహ్మణ మరియు ఇతర బి.సి కులాలకు చెందిన పేద విద్యార్థులకు ఆర్థికసాయంతో ఉచిత విద్య అందించబడును.
వివరాలకు : ఆంధ్రప్రదేశ్ రజక సంరక్షణ సేవా సమితి, జిల్లాశాఖ, నెల్లూరు.
విజయవిహార్, C/o.G.V.S కాంప్లెక్స్, రూమ్‌నెం. 15
లస్సీ సెంటర్, ట్రంకురోడ్డు, నెల్లూరు.

అధ్యక్షులు	సెక్రటరి	కోశాధికారి	జాయింట్ సెక్రటరి
యం. శివబ్రహ్మం	యం. శివనారాయణ	పి. శివనారాయణ	పి. కృష్ణయ్య
సెల్: 9440333680	సెల్: 9290907567	సెల్: 9948235547	సెల్: 9949844128

వరద సాయాన్ని పందులు, రాబందుల్లా దోచేస్తున్నారు!

ముందు దొరికితే పందికి పట్టలేని ఉత్సాహం. కళేబరాల పోగు కన్పడితే రాబందుకు ఎక్కడలేని సంతోషం. వరదలో, తుఫానులో వచ్చి జనం కొంప గూడు కోల్పోతే రాజకీయవాదులకు ఆపుకోలేని ఆనందం. ఆ పేరు చెప్పి, పేదవాడి ఆకలి కడుపు చూపించి, ప్రభుత్వం నుంచి నిధులు తెప్పించవచ్చు; పొట్టలు వగిలేంత వరకు ఆరగించవచ్చు. పందులతోను, రాబందులతోను రాజకీయవాదులను పోల్చడానికి ఎంతమాత్రం సంకోచించవలసిన అవసరం లేదు. తమను అంతటి అదమ జాతితో పోల్చి కించపరచినందుకు ఆ జంతువుల మనసు కష్టపెట్టుకొంటే చెప్పలేము. రెండువారాల క్రితం వానొచ్చి, వరదగా మారి, నెల్లూరు జిల్లా మీద జల తివాచీ కప్పి పోయింది ప్రకృతి. అధిక వర్షపాతమే తప్ప అసాధారణ ప్రకృతి ప్రకోపమేమి కాదది. అయినాసరే, ఎమ్మెల్యేలు దాన్నొక ఉత్పాతంగా చూపి ప్రభుత్వం నుంచి భారీ స్థాయిలో నిధులు తెప్పించారు. ఇటువంటి విషయాలలో ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డిది మహా ఉదార గుణం. గాలికి పేలపిండి

నెల్లూరులోనే ఈ దోపిడీ జాస్తి

రామార్పణం అన్నట్లు చూస్తాడు ఆయన ప్రభుత్వ ఖజానాను. అందులోను ఎన్నికల సంవత్సరం కాబట్టి ఆయన చేతికి ఎముకన్నది లేకుండా పోయింది. ఒకేసారి 70కోట్ల రూపాయలు పంపించాడు నెల్లూరు జిల్లాకు. మనకు తెలిసిన చరిత్రలో, వరదలు తుఫానుల వంటి ప్రకృతి వైపరీత్యాలకు ఇంత భారీమొత్తం సహాయంగా అందించిన ప్రభుత్వం మరొకటి లేదు.

ఊరికే వచ్చిన సొమ్ములు విలువ ఉండదని సామెత. ఈ దఫు పరిస్థితి కూడా అంతే. పాక్షికంగా ఇల్లు దెబ్బతిన్న వారికి నాలుగు వేలు, మొత్తం ఇళ్లు పడిపోయిన వారికి ఆరువేలు లెక్కన పరిహారం ఇస్తామని ప్రకటించాడు ముఖ్యమంత్రి. పాతరోజులలో అయితే అన్నీ గుడిసెలే కాబట్టి, ఇళ్లు కూలి పోవడం, దెబ్బతినడం సార్వత్రికంగా కన్పడేది. వారంరోజుల పాటు మాములు వాన కురిసిన, మట్టిగడ్డలు నాని నాని కూలిపోయేవి. అయితే పక్కా ఇళ్ల నిర్మాణం పెద్దఎత్తున జరుగుతుండడంతో, ఈ నష్టం చాలా వరకు తగ్గిపోయింది. కాలువకట్టల మీద, రోడ్డు అంచులలో స్థలాలు ఆక్రమించుకొన్న వారు మాత్రమే గుడిసెలలో నివసిస్తున్నారు. అయితే, వేలల్లో పరిహారం ఇస్తారని తెలియగానే, పేదవాళ్లు దానికోసం ఆరాటపడ్డారు; పోటీపడ్డారు. ఎమ్మెల్యేలు కూడా సాధ్యమైనంత ఎక్కువ మందికి పరిహారం ఇప్పించాలని చూసారు. ఏడాదిలో ఎన్నికలున్నాయి కాబట్టి, పోయేది ప్రభుత్వ సొమ్మే కాబట్టి, ప్రతి ఓటరును డబ్బుతో సంతృప్తిపరచి, ఓట్లు మూటగట్టుకోవాలని ఆశపడ్డారు ఎమ్మెల్యేలు. అధికారులు కూడా వారికి బాగా సహకరిస్తున్నారు.

అయితే దిగువస్థాయి కాంగ్రెస్ కార్యకర్తలు, ఎమ్మెల్యేల అనుచరులకు మాత్రం ఇదొక పండుగగా మారింది. ఎమ్మెల్యే మనుషులు చెప్పిన ప్రకారం మాత్రమే బాధితుల జాబితా వ్రాసి, పరిహారం అందజేయాలని అధికారులు ఆదేశించడంతో, ఉద్యోగులు, పార్టీ కార్యకర్తలు కుమ్మక్కై కోట్లు కోట్లు దోచుకొంటున్నారు. వరద బాధితుల పేరిట తమ జేబులు నింపుకొంటున్నారు. దీనితో జిల్లా అంతా గోలగోలగా ఉంది పరిస్థితి. వరద బాధితులు అధికారుల మీద తిరగబడుతున్నారు. ఎఎస్‌పేటలో తహశిల్దార్ మీద దాడిచేసి, కొట్టారు. రాజకీయవాదులు చెప్పిన వారికి మాత్రమే సహాయం ఇచ్చి, తమకు మొండి చేయి చూపుతున్నారన్నది వారి కోపానికి కారణం. బుచ్చిరెడ్డిపాళెంలో టిడిపి ధర్నారు పిలుపిస్తే వేలాదిమంది గుమికూడారు. వరద సహాయం సర్వేలో అవకతవకల పట్ల ప్రజా ఆగ్రహమది.

ఈ ఒత్తిళ్లకు అధికారులు నలిగిపోతున్నారు. కరవమంటే కప్పకు కోపం, విడవమంటే పాముకు కోపం అన్నట్లుగా ఉంది పరిస్థితి. అధికార పార్టీ కార్యకర్తలు చెప్పినట్లు పేర్లు వ్రాస్తే బాధితులు కొట్టడానికి వస్తున్నారు. నిజంగా దెబ్బతిన్న ఇళ్లను మాత్రమే పరిగణించబోతే, రాజకీయవాదులు బెదిరింపుకు దిగుతున్నారు. దీనితో వరద తగ్గిపోయి రెండు వారాలు గడిచినా,

కొరవ 14వ పేజీలో



పరిహారం అందలేదని ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న బాధితులు.

మొన్నటి బాలలదినోత్సవ సందర్భాన డా॥ పెళ్లకూరు జె.పి.రెడ్డి

బాలబాలికల్లారా, మీరు పెరిగి పెద్దై పెళ్ళయినాక కన్నవాళ్ళి విన్న చూపు చూడకండి.

ఇది నాపది పదాపళి - పరమ సూక్తిముక్తావళి

అనుసరిస్తే రంగేళి. లేకుంటే దొరకదు వైకుంఠపాళి

ఎందుకంటే


వారిది కనిపెంచిన అచ్చమైన అనురాగం; కనిపించని స్వచ్ఛమైన ప్రేమానురాగం.

నావి కూసే, కావ్ కానేకాను పరభృత్తి వ్యాక్యాలు; అవును, అవి ఉపనిషత్తు వాక్యాలు.

ఇంటాబయటా తిరగ గలది కాదు. బావిలో కప్పలాంటి ఫోను : 2329559

M.B.B.S., FSI , FI C USA మాజీ సెక్షాలజిస్ట్ ఆఫ్ ఇండియా వాషింగ్టన్, డి.సి.

రైలు కట్ట బీధి, పోగతోట, నెల్లూరు.ఫోటో పంపి నల్లమచ్చలకు, బొల్లికి చికిత్స పొందండి.



నరకలోక లోగిళ్లు నెల్లూరు రోడ్లు!

నెల్లూరు నగరంలోని రోడ్లు రోతపట్టిపోయాయి. ఇటీవల కురిసిన వర్షాలకు నెల్లూరులోని రోడ్లు పూర్తిగా దెబ్బతిని పోయి నగర ప్రజలకు నరకాన్ని గుర్తుకు తెస్తున్నాయి. నగరంలో కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన సిమెంటు రోడ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించక పోవడంతో వర్షపు నీటికి కొట్టుకుపోతున్నాయి. మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్యం, ప్రజా ప్రతినిధులు, పాలకవర్గం వుదాసీనత వైఖరి కారణంగా నగరంలోని రోడ్లు దుస్థితికి చేరుకొంటున్నాయి. నగరంలో అధిక శాతం సిమెంటు రోడ్లు గత ప్రభుత్వ హయాంలో నిర్మించగా, మిగిలిన రోడ్లు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వేశారు.

లక్షలాది రూపాయలు ఖర్చుచేసి నిర్మించిన రోడ్లు నడవడానికి వీలు లేకుండా రూపురేఖలు మారిపోయాయి. బిఎస్ఎన్ఎల్‌తో పాటు ప్రయివేటు టెలిఫోన్ సంస్థలు కేబుల్ ఏర్పాటుకోసం సిమెంటు రోడ్లను అడ్డదిడ్డంగా తవ్వేశారు. సిమెంటు రోడ్లను



చిల్డ్రన్స్‌పార్కు నుంచి చింతారెడ్డిపాళెం మీదుగా జాతీయ రహదారిని కలిపే రోడ్డు దుస్థితి.

తవ్వినందుకు నష్టపరిహారంగా మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీర్లు నిర్ణయించిన విధంగా నగదును చెల్లించాల్సి వుంటుంది. ఇందుకు కొంతమంది ఇంజనీర్లు ప్రయివేటు టెలిఫోన్ సంస్థల ప్రతినిధులతో కుమ్మక్కై మున్సిపల్ కార్పొరేషన్ ఆదాయానికి భారీగా గండి కొట్టారు. నష్టపరిహారం వసూలు చేసే విషయంలో రాజీపడి తక్కువ మొత్తంలో కార్పొరేషన్‌కు జమచేసి మిగిలిన మొత్తాన్ని తమ జేబుల్లో వేసుకొన్నారు.

రోడ్ల విస్తరణలో అవినీతి కోణం!

నగరంలో జరిగిన రోడ్ల విస్తరణలో కూడా భారీఎత్తున అవినీతి అక్రమాలు జరిగిపోయాయి. లంచాలు ముట్టడం, రాజకీయ జోక్యం వున్న దగ్గర మాత్రం ఆక్రమణలు నామమాత్రంగా తొలగించారన్న అపవాదు వుంది. రోడ్ల విస్తరణలో భాగంగా స్థలాలు కోల్పోయిన వారికి నష్టపరిహారం పంపిణీలో కూడా కోట్ల రూపాయలు గోల్మాల్ జరిగింది. కోట్ల రూపాయల ప్రజాధనం వెచ్చించినా కూడా విశాలమైన రోడ్లకు నెల్లూరు నగరం నోచుకోలేక పోతుంది. ఇందుకు అడుగడుగునా చోటు చేసుకొంటున్న రాజకీయాలే కారణమనొచ్చు.

నగరంలోని మునిసిపల్ ఆఫీసు నుంచి బోసుబొమ్మ వరకు వున్న రోడ్డులో ప్రయాణం చేయాలంటే దేవుడు గుర్తుకు వస్తాడు. ఈ రోడ్డుపై కేవలం ఆటోలు, ద్విచక్ర వాహనాలు మాత్రమే తిరిగేవి. ప్రస్తుతం సిటి బస్సులు, ఆటోలు విపరీతంగా తిరుగుతున్నాయి. వాహనాల రాకపోకల రద్దీ ఎక్కువ కావడం, సిమెంటురోడ్డు నిర్మాణం సక్రమంగా చేపట్టకపోవడంతో ప్రస్తుతం ఈ రోడ్డు దుస్థితికి చేరుకుంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డుపై పెద్ద పెద్ద గుంటలు పడి వాహనాలు ముందుకు కదలలేక పోతున్నాయి.

> **నగరంలోని అన్ని రోడ్లు నెల్లూరు - కలకత్తా, నెల్లూరు - బాంబాయి జాతీయ రహదారుల నుంచి నగరంలోనికి ప్రవేశమార్గాలు సరిలేక ప్రజలు బాధ పడుతున్నా పట్టించుకొనే వారే లేకుండా పోయారు.**

నగర ప్రవేశంలో నరక ద్వారం

నగరంలోని మినిబైపాస్ రోడ్డు నుంచి నేషనల్ హైవే కలిపే చింతారెడ్డిపాళెం రోడ్డు పరిస్థితి దారుణంగా తయారైంది. కావలి వైపు నుంచి వచ్చే బస్సులు, కార్లు, ఇతర వాహనాలన్నీ కూడా ఈ రోడ్డు మీదుగా నగరంలోకి ప్రవేశిస్తుంటాయి. నామమాత్రంగా వేసిన ఈ రోడ్డుపై నిరంతరం వాహన రాకపోకలు సాగిస్తున్నందున బాగా గుంటలు పడిపోయింది. రోడ్లు, భవనాల శాఖ అధికారులు తాత్కాలిక మరమ్మత్తులు చేసినా కూడా వాహనాలు ముందుకు కదలలేని పరిస్థితి వుంది. గుంటలో పొరపాటున వాహనం దిగబడితే ఇరువైపుల వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. దీంతో గంటల తరబడి వాహనాలు నిలిచి పోతున్నాయి. అధికారుల పుణ్యమా అంటూ కావలి వైపునకు

తరువాయి 14వ పేజీలో



నగర నడిబొడ్డులోని మాగుంట విగ్రహం వద్ద దెబ్బతిన్న రోడ్డుపై వాహనాల పాట్లు!

పడమర వైపు వున్న జొన్నవాడ, నరసింహకొండ, దేవరపాళెం, పొట్టేపాళెం నుంచి నిత్యం వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. విశాలమైన ఈ రోడ్డు దుస్థితికి చేరుకున్నా ఏ ఒక్కరు కూడా దాని బాగోగులు గురించి పట్టించుకున్న దిక్కు లేదు. ఇటీవల ఈ రోడ్డుపై నుంచే భారీ వాహనాలు నగరంలోకి ప్రవేశిస్తున్నాయి.

ఈ బ్రిడ్జి పూర్తయ్యేదెన్నటికి?

వెంకటేశ్వరపురం వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతుండడం వల్ల అటువైపు నుంచి బుచ్చి, కడప వైపులకు వెళ్లే అవకాశం లేకపోవడంతో బోసుబొమ్మ, పోలీసు ఆఫీసు ప్రక్కనుండే బట్వాడిపాళెం మీదుగా వాహనాలు వెళ్తున్నాయి. ఈ రోడ్డు నిర్మాణం పనులు రోడ్లు, భవనాల శాఖ అధికారులు చేపట్టాల్సి వుండగా ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. బియిడి కాలేజి నుంచి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం వరకు మాత్రమే రోడ్డు వేసి మిగిలిన రోడ్డు వేయకుండా గాలికి వదిలేశారు.

అలాగే నగరంలో ట్రాఫిక్ మార్పులో భాగంగా ఆత్మకూరు బస్టాండు వైపు నుంచి వచ్చే వాహనాలను విజయమహల్ గేటు వైపు నుంచి మూడుహోళ్ల రోడ్డు మీదుగా ముత్తుకూరు బస్టాండు సెంటర్‌కు చేరుకొనే విధంగా దారి మళ్లించారు. అంతకు ముందు ఈ రోడ్డు మీదుగా

రోడ్లపై దృష్టి సారించాలి!



మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, రోడ్లు, భవనాల శాఖ అధికారులు రోడ్ల నిర్మాణంపై దృష్టి సారించాలి. సంతపేట నుంచి బోసుబొమ్మ వరకు వెళ్లే రోడ్డు అధ్వాన్నంగా వుంది. నిత్యం ఈ రోడ్డుపై వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ప్రస్తుతం దీనిపై ప్రయాణించాలంటేనే ఇబ్బందిగా వుంది.

జాకబ్, సంతపేట

రోడ్లు బాగు పడేదెప్పుడు?

నగరంలోని రోడ్లపై ప్రయాణించాలంటేనే రోత పుడుతుంది. వర్షం వస్తే కాలుతీసి కాలుపెట్టలేని పరిస్థితి వుంది. కోట్ల రూపాయలు నగరాభివృద్ధికి ఖర్చు చేస్తున్నారన్న ప్రకటనలు



తప్ప ఆచరణలో అభివృద్ధి ఎక్కడా కనిపించడం లేదు. రోడ్ల దుస్థితికి చేరుకొన్న సంగతిని విస్మరించడం నాయకులకు తగునా?

షేక్ రసూల్,
రంగనాయకులపేట

ద్వితీయ వర్ధంతి



శ్రీ ఒట్టూరు భాస్కర్‌రావు (ఉదయభాస్కర్)

మా ఇంటి దీపం, నిరంతరం మా హృదయాలలో వెలిగే జ్యోతి, మా అభివృద్ధికి కారకులు,
అనురాగంతో మమ్ములను తన గుండెలలో దాచుకున్న ప్రేమమయుడు
మా తండ్రి శ్రీ ఒట్టూరు భాస్కర్‌రావు (ఉదయభాస్కర్) గారు
స్వర్గస్థులై 18-11-2007 తేది ఆదివారం నాటికి రెండు సంవత్సరములు నిండుతాయి.
ఈ సందర్భంలో వారిని సంస్మరించుకుంటూ వారి పవిత్రాత్మకు
శాంతి కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తూ...

కుమారులు : ఒట్టూరు నవీన్, ఒట్టూరు సంపత్‌రాజు (రాజ)
(టి.డి.పి మాజీనగర కార్యదర్శి, నెల్లూరు)

METRO DEVELOPERS
Road No.10, Banjarahills
Hyderabad. Ph : 040-23302941, 42, 43

METRO DEVELOPERS
Kuvempu Nagara, Mysore.
Ph : 0821-2568570, 2568470

"ఇంతకీ మీ భర్త ఏమంటున్నారు!" కుతూహలంగా అడిగాడు లాయర్. "భర్తా, ఖండలా! అతన్నెప్పుడో వదిలేశాను. నేను ప్రస్తుతం డెట్రాయిట్‌లో హాయిగా వుంటున్నాను!" అంది కావేరి గర్వంగా. మొహాలు చూసుకున్నారంతా. జనార్దన్ దంపతులు ఆనందంతో వుక్కిరి బిక్కిరి అయిపోయారు. విక్రమ్‌కి భాగం ఇవ్వక్కర్లేదని.

సైకి మాత్రం. "అదేమిటమ్మా! ఈ విషయం మాట మాత్రం మాకు చెప్పలేదు!" అన్నారు దిగులు నటిస్తూ. ఆమె నవ్వేసింది. మరి కాస్సేపటికి అందరూ లేచారు. కావేరి అడుగుకింద పెట్టకుండా అరచేతుల్లో నడిపించినట్లు చూశారు జనార్దన్ కుటుంబ సభ్యులంతా. తను తెచ్చిన వస్తువులన్నీ అందరికీ పంచింది కావేరి. శశాంక్‌కి జీన్స్, టీషర్టుతో పాటు ఓ అందమైన గంధం చెక్కతో చేసిన తాజ్‌మహల్ ఇచ్చింది. "ఏమిటీ అమెరికా నుంచి తెచ్చావా తాజ్‌మహల్!" నవ్వాడతను. "అమెరికాలో దొరకని ఇండియా వస్తువు లేదు. అయినా నేనిది ఢిల్లీలో కొన్నాను!" అందామె హాయిగా నవ్వేస్తూ. అతను కూడా నవ్వాడు. సుమిత్ర అయితే కావేరి కివ్వడానికి స్వీట్లు, పూరగాయలు తయారు చెయ్యడంలో పడిపోయింది. "అమ్మా! నాకు అర్జంట్‌గా టెన్ థౌజెండ్ కావాలి" అంటూ వచ్చాడు మహేష్. "పదివేలా! నా దగ్గరెక్కడున్నాయిరా!" అందామె. చిరాగ్గా. "అవును. ఎలా వుంటాయి! దాచుకున్న బ్యాంక్ బేలన్స్ అంతా నిజాయితీగా లెక్కలు చూపించడానికని ఆ కావేరి బ్యాంక్‌లో వేశారు. నగలు లెక్క చూస్తారని మీరు చేయించుకున్న నగలన్నీ మార్చి లిస్ట్‌లో వున్న నగలు చేయించి ఇనపెట్టెలో పెట్టారు. ఇంక మనకి మిగిలిందేమిటీ" కోపంగా అన్నాడు మహేష్.

"ఓరి పిచ్చి వెధవా! అదా నీ బాధ! కావేరి రేపే అమెరికా పోయేది. ఈ డబ్బు, నగలూ ఏం తీసుకుపోదు. ఇంక అన్నీ మనవే. తర్వాత నువ్వెంత కావాలన్నా ఇస్తాను. సరేనా!" అంది సుమిత్ర. అనునయంగా. అతను వెళ్లగానే జనార్దన్ వచ్చాడు పిల్లిలా. "కావేరి ఎక్కడుంది!" అన్నాడు లోగొంతుతో. "మేడమీద తన గదిలో కూర్చుని ఏదో రాసుకుంటుంది! ఏం!" అందామె ఆతృతగా. "నేను మాట్లాడతాను. శశాంక్ వాళ్లెవరూ రాకుండా చూడు!" అంటూ కావేరి దగ్గరికెళ్లాడు జనార్దన్. అతన్ని చూసి ఆప్యాయంగా ఆహ్వానించి కూర్చోపెట్టింది కావేరి. కాస్సేపు లోకాభిరామాయణం మాట్లాడాక. "రేపేకదమ్మా నువ్వెళ్లేది!" అన్నాడు జనార్దన్. "అవును బాబాయ్!" "అప్పుడే ఏం తొందరమ్మా! కొన్నాళ్లు రెస్ట్ తీసుకోవచ్చుగా!" "ఇప్పటికే ఆలస్యం అయిపోయింది బాబాయ్! అయినా నేను బానే వున్నానుగా. ఇంక విశ్రాంతి ఎందుకు?" నవ్వింది కావేరి. "అప్పుడు నువ్వు పెట్టిన సంతకాలు...." నసిగాడు జనార్దన్. "ఓ! అవా! మైనర్ సంతకాలు కదూ! ఇంత దూరం వస్తుందని నాకు తెలియదు. నువ్వూ అనుకోలేదు. కానీ.... ఇప్పటి నా సంతకానికి తిరుగుండదు!" మళ్లీ నవ్వింది కావేరి. "ఆమాట వెయ్యేనుగుల బలాన్ని ఇచ్చింది అతనికి. "ఆఁ నాకు తెలుసు! అందుకే అన్నీ రెడీ చేసి తీసుకొచ్చాను!" అంటూ వుత్సాహంగా కొన్ని స్టాంప్ పేపర్స్ ఆమె కందించాడు. "ఏమిటి... నా ఆస్తిపాస్తులు, అన్ని సంస్థలు సర్వహక్కులతో నీకు చెందాలని రాయించావా!" "అవునమ్మా! నువ్వెక్కడో అమెరికాలో వుంటావు. బిజినెస్‌లన్నీ ఇక్కడున్నాయి. ప్రతి చిన్న విషయానికి నీ దగ్గరికి పరిగెత్తుకు రాలేనుకదా... అందుకే చాలా రకాలుగా ఆలోచించి ఇలా రాయించాను. ఇది కేవలం నీ ఇంటికి కాపలా వుండే కుక్కలా వుండాలని రాయించిందే!" "నాకోసం చాలా శ్రమపడ్డావ్ బాబాయ్!" "తప్పుతుందా తల్లీ!... అది నా బాధ్యత!" ఇకిలించాడతను. "కానీ.... ఈ పేపర్లన్నీ వేస్ట్!" "అంటే!" "నేనొచ్చేశానుగా!" నవ్వింది కావేరి. "రేపెళ్లిపోతున్నావ్‌గా!" అదురుతున్న గుండెతో అన్నాడతను. "వెళ్లిపోవడం కాదు. వెళ్తాను. అమెరికా కాదు. మెయిన్ ఆఫీస్‌కు! అమెరికాకి గుడ్‌బై చెప్పే వచ్చేశాను. ఇంక నిన్ను శ్రమ పెట్టను. నేను, బావా, భార్గవ అంకుల్ సహాయంతో అన్నీ చూసుకుంటాం!" తాపీగా అంది కావేరి.

"మోసం!" అరిచినట్టు అన్నాడు జనార్దన్. "మోసమా! ఎవరిది?" "నువ్వు అమెరికా వెళ్లనన్నావు!" "అమెరికా వెళ్లనప్పటి. మంచి రోజు చూసి ఆఫీసు కెళ్తానన్నాను. అలాగే వెళ్తున్నాను లేవు. నీకేమైనా అభ్యంతరమా?" సూటిగా చూస్తూ అంది కావేరి. అప్పుడు స్నేహాలకి వచ్చాడు జనార్దన్. "మాకేం అభ్యంతరం వుంటుంది. నువ్విక్కడుంటే అందరికీ ఆనందమే. ఇంక నించి నిన్ను కన్నబిడ్డలా చూసుకుంటాం!" అంటూ వచ్చింది సుమిత్ర. "అయ్యో బావోయ్! కన్న బిడ్డలాగానా! ఒద్దు పిన్నీ! నేను తాగితందనాలు ఆడలేను. బాయ్‌ఫ్రెండ్స్‌నేసుకొని లాడ్జిల చుట్టూ తిరగలేను. నన్ను నన్నుగానే వుండనీయండి!" అంది కావేరి. కొయ్యబారి పోయారు జనార్దన్, సుమిత్ర కూడా. కావేరి అంత దారుణంగా మాట్లాడగలదని వాళ్లు వూహించనైనా వూహించలేదు. "అన్నట్టు మీ పల్లెలో మీకో ఇల్లు, కొంత పొలం ఏర్పాటు చేయించాను. మీరక్కడికెళ్లి హాయిగా బతికెయ్యండి!" వాళ్లు తేరుకోకముందే మరో బాంబు పేల్చింది కావేరి. "మేం పల్లెకెళ్లాలా! మాకోఇల్లు, కాస్తపొలం దానం చేస్తావా! నీ ముష్టి మాకేం అక్కర్లేదు!" ఆవేశం పట్టలేని జనార్దన్ అరిచాడు. "సరే...వున్న టాంక్ బేలన్సు, పిన్నీ వాళ్ల నగలూ మార్చి నా అకౌంట్‌లో జమచేసి చాలా నష్ట పోయారు. అఫ్‌కోర్స్ ఆ బంగారం, డబ్బు మావే అనుకోండి. కానీ నానాపాట్లు పడి సంపాదించుకున్నారు కదా. ఇప్పుడేం లేకుండా ఎలా బతుకుతారు?" "కావేరీ!" "అవును బాబాయ్! నాకంతా తెలుసు! మా అమ్మా వాళ్లు పోయిం దగ్గర్నించీ నన్నెంత చిత్రహింసలు పెట్టారో, మీరు మర్చిపోయినా నేను మర్చిపోలేదు. అయినా నేనేం బాధ పడడం లేదు. మంచి వాళ్లకి మంచీ, చెడ్డ వాళ్లకి చెడూ జరుగుతాయన్న మాట. నేను క్షేమంగా నా ఇంటికి చేరినప్పుడే తెలిసిపోయింది. ఇంక స్వర్గంలాంటి ఈ 'వంశధార'లో దేవతలు మాత్రమే వుండాలి!..." తాపీగా అంది కావేరి. భూకంపం వచ్చినట్టు ఒణికి పోయారు జనార్దన్, సుమిత్ర. "అంటే... మమ్మల్ని ఈ ఇంట్లోంచి వెళ్లిపొమ్మంటున్నావా?" దాదాపు ఏడుస్తూ అంది సుమిత్ర. "అవును! మీరు మునపటిలాగే దూరంగా వుండండి!...." "కానీ నీ చదువు పూర్తి కానేలేదు!... ఇంత పెద్ద అస్తిపాస్తుల్ని ఎలా సమర్థించుకుంటావ్! ఆ భార్గవగాడు సాయం చేస్తాడనుకుంటున్నావేమో! వాడు నీ ఆస్తికోసం గోతి కాడ నక్కలా కాచుకూర్చున్నాడు. మేం అటు వెళ్లగానే నందిని పందిగానూ, పందిని నందిగానూ చూపించి నీ చేతికి చిప్ప ఇస్తాడు!" కసిగా అన్నాడు జనార్దన్. "ఆయన్ని గురించి నాకు బాగా తెలుసు! నువ్వన్నట్టు అలాగే చేసినా నాకు సంతోషమే!" నవ్వింది కావేరి. "ఏంటీ! వూరుకొంటున్న కొద్దీ రెచ్చిపోతున్నావ్! మమ్మల్ని ఈ ఇంట్లోంచి వెళ్లగొట్టడానికి నీకేం అధికారం వుంది!" అంటూ విసురుగా వచ్చాడు మహేష్. "ఓ! నువ్వూ వచ్చావా? ఇంకా రాలేదేమా అని చూస్తున్నాను. ఇవాళే వెళ్లి నీ గూండా ఫ్రెండ్స్ అందరికీ గుడ్‌బై చెప్పెయ్యి మిస్టర్ మహేష్!" అంది కావేరి వ్యంగ్యంగా. "ఏమిటి అన్నని పట్టుకోని ఇంత మాటంటావా!" అరిచాడు మహేష్. "ఏమిటి! నువ్వు! నాకు అన్నవా! పసితనంనుంచీ బావనే ప్రేమిస్తున్నానన్న సంగతి తెలిసి, వయసుకి మించిన దరిద్రపు తెలివి తేటలు ఉపయోగించి, నాకూ, బావకీ మధ్య ఆగాధాలు సృష్టించిన నువ్వు నాకు అన్నవా?... నిజంగా నేను నీచెల్లెల్లనే ప్రేమ వుంటే... ఎవడో రౌడీ వెధవల్ని తీసుకొచ్చి నన్ను రేప్ చేయించాలని ప్రయత్నిస్తావా! చూడు మిస్టర్! నాకన్నీ తెలుసు!... మర్యాదగా వెళ్లకపోతే మెడపట్టుకుని గెంటించాల్సొస్తుంది! అలాంటి పరిస్థితి తెచ్చుకోకండి!" నిప్పులు కురిపిస్తూ అంది కావేరి. బిగుసుకు పోయారంతా. "సరే!... అలాగే చెయ్యి! ఇప్పుడే నీమొగుడికి ఫోన్‌చేసి పిలిపిస్తాను!... అంతా అతగాడే చూసుకుంటాడు!" తేరుకున్న జనార్దన్ తనను తాను మరిచి ఆవేశంతో చిందులు వేశాడు. పక్కున నవ్వింది కావేరి. "అప్పుడుగానీ మీరంతా జైలు కూడు తినరు!" అంది వ్యంగ్యంగా. "అదీ చూస్తాను!... ముందు ఆ విక్రమ్‌నిరానీ!" బింకంగా అన్నాడు జనార్దన్. "ఇంక ఆలస్యం ఎందుకు. అతన్ని రప్పించండి. కానీ అది మీవల్ల కాదు!" "ఎందుక్కాదు! నేను రమ్మంటే అతను కచ్చితంగా వస్తాడు. ధనకాంక్ష మాకన్నా అతనికే ఎక్కువ! నీకు తెలియదేమో!" "గుడ్! మీకూ ధనకాంక్ష వుందని ఒప్పుకున్నారు! అవునూ... అతన్ని తీసుకురావడానికి మీలో ఎవరిళ్లారు!" అంది పక్కగా కవ్వుతూ. "ఎవరూ వెళ్లక్కర్లేదు. ఫోన్‌చేస్తే రెక్కలు కట్టుకుని తనే వాలతాడు!" "ఊహూ! అతను రాడు! రాలేడు!" "ఏం! అతనికి ఆస్తిలో భాగం ఇస్తానని చెప్పావా?" వ్యంగ్యంగా అంది సుమిత్ర. "ఊహూఁ!" "మరి?" "భీముడు తాతయ్యా" బిగ్గరగా పిల్చింది కావేరి. గుమ్మం అవతలే వున్న భీముడు ఒక్క అంగలో వచ్చిపడ్డాడు. "వీళ్ల పిల్లోళ్లే ఆ డాక్టర్‌గారొస్తారట! వస్తారో రారో నువ్వు చెప్పు!" అంది కావేరి తమాషాగా. "అతనేం వస్తాడు తల్లీ! వీళ్లే అక్కడికెళ్లాలి!" నవ్వాడు భీముడు. "యూ రాస్కెల్! నీకింత ధైర్యంలా!" చెయ్యి ఎత్తబోయాడు మహేష్. "ఆగు!" పిడుగులా గర్జించాడు భీముడు. మరోసారి బిత్తర పోయారంతా. "నాకు పిల్లిచ్చినా నిజంగా భీముడికున్నంత బలం నాకుంది. నేను తల్చుకుంటే మిమ్మల్నందర్నీ సున్నంలోకి ఎముకల్లేకుండా చావగొట్టగలను! ఇంక మీ ఆటలిక్కడ సాగవు దయచెయ్యండి!" అతన్ని ఒక్కతోపు తోస్తూ అన్నాడు భీముడు. జనార్దన్ కళ్లు చింతనిప్పులే అయ్యాయి. భీముడి మీదకు విసురుగా రాబోతుంటే, అంతకన్నా విసురుగా లోపలికొచ్చిన శశాంక్. "భీముడు తాతా! వాళ్లతోనీకేమిటి. అసలు విషయం నేను చెప్తానుగా!" అన్నాడు కులాసాగా నవ్వుతూ. "అసలు విషయమా?" కళ్లు చిట్లించాడు జనార్దన్. "అవును. ఇవాళ పొద్దున్నే ఈ విషయం మాకూ తెలిసింది. నువ్వు రప్పించాలనుకుంటున్న డాక్టర్ విక్రమ్... రాత్రి పీకల దాకా తాగి డ్రైవ్ చేస్తూ యాక్సిడెంట్ చేసి స్పాట్‌లోనే చచ్చిపోయాడు. అదీ డెట్రాయిట్‌లోనే. మన కల్యానా వాళ్లక్క ఫోన్‌చేసి చెప్పింది. మరి అతని దగ్గరికెళ్లాలంటే... సారీ! అతన్ని రప్పించాలంటే కుదరదు కదా! కావాలంటే మనమే అక్కడికెళ్లాలి! అదే కావేరి, భీముడుతాతా చెప్పారు!" అన్నాడు శశాంక్ తాపీగా. "భీముడు తాతా! వాళ్లకి స్నేహ కోల్పోయినట్టుంది. మొహాలమీద కాసిని నీళ్లుకొట్టు!" అంది కావేరి. "ఏం అక్కర్లేదు!" అరిచాడు జనార్దన్ లేచి నిల్చుంటూ. "తమరెప్పుడెళ్తారు సార్!" వంకరగా అన్నాడు భీముడు. "ఎక్కడికి భీముడు వాళ్లెళ్లేది?" అంటూ ప్రవేశించాడు భార్గవ. "కావేరమ్మ వీళ్లందర్నీ వెళ్లిపొమ్మని చెప్పిందిగా సార్! అదే అడుగుతున్నాను!" అమాయకంగా అన్నాడు భీముడు. "ఛ! ఛ! వాళ్లిప్పుడు వెళ్లడమేమిటి. పది రోజుల్లో కావేరికీ, శశికి పెళ్లి జరగబోతుంటే ఇప్పుడెళ్తే ఏం బావుంటుంది! పెళ్లికాగానే వెళ్తారు!" సన్నాయి నొక్కులు నొక్కుతూ అన్నాడు భార్గవ. "ఓ! మీరంతా ఒకట్రై మమ్మల్ని తరిమేస్తున్నారన్న మాట! చూస్తాను!" అంటూ నిప్పులు కురిపిస్తూ కుటుంబంతో సహా అవతలికి వెళ్లిపోయాడు జనార్దన్.

వంశధార పవిత్ర ప్రేమాలయంలా మెరిసి పోతోంది. సాయంత్రం కాకుండానే దీపాలన్నీ వెలిగాయి. అప్పుడే వచ్చిన కావేరి కార్లోంచి దూకినట్టు దిగి పరుగులాంటి నడకతో లోపలికొచ్చింది. "ఏమిటి తల్లీ! ఆ వుత్సాహం!" నవ్వుతూ అన్నాడు భీముడు. "నీకు తెలుసా! త్వరలో మా బుష్, స్వీటీ ఇండియా వస్తున్నారట!" "బుష్, స్వీటీనా?" "ఓ! నీకు గుర్తులేదోమో... షికాగోలో..." "ఓ! ఆ పిల్లలా! ఎందుకొస్తున్నారట!" "స్కూల్ తరపున ఇండియా చూడ్డానికి. కాదు ఇండియా పేరిట నన్ను చూడ్డానికి!... వాళ్లొచ్చినప్పుడు దగ్గరుండీ అన్నీ ప్రదేశాలు చూపించాలి!.. అన్నట్టు నీకు తెలుసా! వాళ్ల నాన్న పోయాక వాళ్లమ్మ మళ్లీ ఇంకో పెళ్లి చేసుకొందట. ఆకొత్త నాన్న వీళ్లని బాగానే చూసుకుంటాట్ట!" కళ్లు తిప్పుతూ వుత్సాహంగా చెప్పింది కావేరి. "పోన్లే తల్లీ! వాళ్లకీ కష్టాలు తీరిపోయాయి!" అదోలా నిట్టూరుస్తూ అన్నాడు భీముడు. "అన్నట్టు బావేడీ! ఇందాకే ఇంటికొచ్చేశాడే!" అంది లోపలికి చూస్తూ. "ఏం వుందీ... తన గదిలో కూర్చుని ఫైల్స్ చూసుకుంటున్నాడు. క్షణం వూరికే వుండడు కదా!" ముద్దుగా విసుక్కున్నాడు భీముడు. "నిజమే! ఫైల్స్ ముందుంటే తనకి లోకమే తెలియదు!" అంటూ అతని రూమ్‌కేసి పరిగెత్తింది కావేరి. ఆమె రావడం అతను గమనించలేదు. సీరియస్‌గా ఏవో పేపర్స్ చూసుకుంటున్నాడు. ఆమెకో చిలిపి ఆలోచన వచ్చి. పిల్లిలా అతని దగ్గరికెళ్లి అతని చెవికొసని సున్నితంగా కొరికింది. తుళ్లిపడ్డ శశాంక్ తేలిగ్గా నవ్వేసి. "ఏయ్! ఏమిటా అల్లరి!" అన్నాడు. "అల్లరే!... ముందా పేపర్స్ పక్కన పడెయ్యి!" అందామె చిరుకోపంగా. "ఇంకో అరగంట నన్నొదిలెయ్యి కవీ! ప్లీజ్!" అన్నాడతను. "నత్తింగ్ డూయింగ్!" అంటూ అతని ముందున్న ఫైల్స్ అన్నీ తీసి పక్కన పడేసి. "ఒకటి చెప్పు! మనకి పెళ్లయి ఎన్నాళ్లయింది!" అంది సీరియస్‌గా. "ఎన్నాళ్లో ఏమిటి! ఏళ్లయింది!" నవ్వాడతను. "మరి శోభనం సంగతి!" "ఇంకా చదువు..." నసిగాడు శశాంక్. "ఆఁ ఆవంకతోనే నన్నంత దూరాన వుంచావ్! ఇప్పుడు నువ్వు ఇంజనీర్ అయ్యావ్! నేను ఎమ్.బి.ఎ డిగ్రీ తీసుకున్నాను.

(సశేషం)

38

ఒక్కొక్కమెట్టు

రావినూతల సువర్ణా కన్నన్

జరిగిన కథ

అమెరికా నుంచి ఉరుము ఉరిమినట్లు ఇండియా వచ్చిన కావేరిని చూసి జనార్దన్ దంపతులు నిర్ఘాంత పోతారు. శశాంక్ కళ్లలో ఆనందాన్ని చూసి కావేరి మనసు వుప్పొంగుతుంది. మొత్తం ఆస్తి పత్రాలను కావేరి చేతికిస్తాడు భార్గవ. ఇక చదవండి....


జీతంలేని ఎమ్మెటీసిలు

రాజకీయ నాయకులంటే ఖద్దరు దుస్తులు ధరించి గుడ్డ నలగకుండా తిరిగేవారే కనిపిస్తుంటారు. అయితే కొంతమంది మండల ప్రాదేశిక సభ్యులు గౌరవ వేతనం అందక మండల సమావేశాలకు వచ్చేవారు భోజనాలకు దబ్బులు వుండక మీటింగుల్లో ఇచ్చే చాలీచాలని బిస్కెట్లు, టీలతో కడుపు నింపుకొంటున్నారంటే ఎవరి

సమావేశాలకు రాను ఇబ్బందులు

కైనా జాలి కలుగుతుంది. జిల్లాలో ఎంపిటిసిలుగా పలువురు అట్టహాసంగా గెలిచి పదవులను అధిరోహించారు. వీరికి గౌరవ వేతనాన్ని చెల్లిస్తారు. ఈ గౌరవ వేతనం ఏడు నెలల నుంచి అందక పోవడంతో ఎంపిటిసి సభ్యులు ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బిసి సభ్యులు ఇబ్బందులు పడుతున్నారు. మండల సమావేశాలకు వచ్చేందుకు ఆర్థికఇబ్బందులు ఎదుర్కొంటున్నారంటే వీరి పరిస్థితి ఎంత దయనీయంగా వుందో అర్థం చేసుకోవచ్చు. వీరికి నెలకు ఏడు వందల యాభైరూపాయలు వేతనంగా ఇస్తారు. ఈ మొత్తం ఎప్పటికప్పుడు

కొరవ 14వ పేజీలో



కర్నూలు జిల్లా కోడుమూరు మండల కేంద్రంలో ఇందిరమ్మ గృహాల్లో అక్రమాలను బయటపెట్టిన విలేకరులపై కేసుల నమోదును నిరసిస్తూ నెల్లూరులో ప్రదర్శన చేసిన జర్నలిస్టులు.

ముళ్ల పొదల్లో రాజ్యాంగ నిర్మాత!

ముళ్లపొదల్లో, రోడ్డుపక్కన చెత్తా చెదారాలు, మరికొన్ని చోట్ల పసిబిడ్డల మృతదేహాలు దర్శనమిస్తుంటాయి. ఆయా ప్రాంతాల్లో రోడ్డుపై రాకపోకలు సాగించేవారికి హృదయాలు ద్రవించేలా వుంటాయి. అయితే సాక్షాత్తు భారత రాజ్యాంగ నిర్మాత, కోట్లాది మంది దళితుల ఆరాధ్య దైవంగా భావించే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఈ దుస్థితి పట్టిందంటే ప్రతి ఒక్కరూ చింతించాల్సిన విషయం. ముత్తుకూరు వెళ్లే మార్గంలో గుండ్లపాళెం రోడ్డులో ముళ్ల చెట్ల మధ్యన ఒకటి కాదు, రెండు కాదు, మూడు సంవత్సరాల నుంచి అంబేద్కర్ విగ్రహం పడుందంటే ఆశ్చర్య పడాల్సిందే. నిత్యం ఈ రోడ్డుపై ఇప్పటి వరకు ఎందరో మంత్రులు, అధికారులు, రాజకీయ నాయకులు ప్రయాణించినా ఒక్కరు కూడా రాజ్యాంగ నిర్మాత విగ్రహం గురించి పట్టించుకోకపోవడం విచారకరం. దిక్కు మొక్కు లేకుండా ఈ

అధికారులు, నేతలు సిగ్గుపడాలి

విగ్రహం ముళ్లపొదల్లో ఎందుకు వుంది, ఎవరు ఇక్కడ పడేశారో తెలియడం లేదు. గుండ్లపాళెం, ధనలక్ష్మీపురంలో ఎవరైనా విగ్రహ స్థాపనకు తీసుకొని వచ్చి గాలికి వదిలేశారా అన్నది ప్రశ్న? ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి, డిసెంబర్ 6న వర్థంతిని గొప్పగా చేసుకొనే దళిత నాయకులు, అధికార్లకు ఈ విగ్రహం కనపడక పోవడం సిగ్గుపడాల్సిన విషయం. జాతి యావత్తు గర్వించదగ్గ నేతకు ఇదా దక్కిన గౌరవం?



గుండ్లపాళెం వద్ద పిచ్చి చెట్లలో అంబేద్కర్ విగ్రహం.

పరిహారంలో ద్వంద్వ నీతి!

కృష్ణాపట్నం అల్ట్రామెగా విద్యుత్ ప్రాజెక్టు కోసం స్వాధీనం చేసుకొన్న భూములకు ఎకరానికి 7.70లక్షలు చెల్లించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. తోటపల్లి గూడూరు మండలంలోని ఈదూరు, మండపం గ్రామాల రైతుల నుంచి అల్ట్రామెగా ప్రాజెక్ట్ కోసం భూములను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అధికారులు చెబుతున్న లెక్కలు తమకు నష్టం కలిగించేలా వున్నాయని రైతు నాయకులు కావలిరెడ్డి శ్రీనివాసులరెడ్డి, రవి చంద్రశేఖర్ నాయుడు, రమేష్ నాయుడు, రమణయ్య నాయుడు, కె.శ్రీనివాసులురెడ్డి, సత్యనారాయణరెడ్డి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, విజయకుమార్, ఎం.లక్ష్మయ్య పేర్కొన్నారు. ముత్తుకూరు గ్రామంలోని రైతుల బాలాలకు ఎమ్మెల్యే ఆదాల ప్రభాకర్‌రెడ్డి చొరవతో ఎకరాకు ఏడు లక్షలా డెబ్భైవేల రివార్డు ప్రకటించారని వారు గుర్తు చేశారు. పరిస్థితిని గమనించి ముత్తుకూరు రైతులకు చెల్లించిన విధంగానే అల్ట్రా మెగా విద్యుత్ ప్రాజెక్ట్ కోసం సేకరించిన భూమికి 7.70లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే తమకు న్యాయం జరిగేలా జిల్లా కలెక్టర్‌తో చర్చించాలని కోరారు.

రైతుల లబోదిబో

డీలర్ సస్పెన్షన్

అవినీతికి పాల్పడేవారు అందివచ్చిన ప్రతి అవకాశాన్ని తమకు అనుకూలంగా మలచుకొని లబ్ధిపొందటం చేస్తుంటారు. చివరకు వరదల్లో నిరాశ్రయులుగా మిగిలిన వారికి సహాయం అందజేయడంలోనూ తమ చేతివాటం ప్రదర్శిస్తుంటారు. అలాంటి ఘనుల్లో ఒకడు తడ మండలం రామాపురం రేషన్‌షాపు డీలర్ రాఘవన్. వరద

కొరవ 14వ పేజీలో

వెంకటగిరి చేనేత కార్మికుల వెతలు!

ఇటీవల జిల్లాలో కురిసిన భారీ వర్షాల వల్ల వెంకటగిరి ప్రాంతంలోని చేనేత కార్మికుల బ్రతుకులు ఛిద్రమయ్యాయి. మగ్గం గుంటల్లో నీరు చేరడంతో వేలాది మగ్గాలు నీట మునిగాయి. వెంకటగిరి పట్టణంలోని బంగారుపేట, బిసి కాలనీ, వీవర్స్ కాలనీ, మునులాపేట, రాణిపేట, సాలివీధి, తొలిమిట్ట, ఆనందపురం వీధుల్లో చేనేత కుటుంబాల వారు జీవనం సాగిస్తున్నారు. అసలే అంతంత మాత్రంగా వున్న చేనేత కార్మికుల బతుకులను వర్షాలు బుగ్గిపాలు చేసాయి. ఎడాపెడా కురిసిన వర్షాల వల్ల చేనేత కార్మికులు పూర్తిగా నష్టాలపాలయ్యారు. వర్షం కారణంగా మగ్గం మీద వున్న పడుగులు, అచ్చులు, ఇతర పరికరాలు, పూర్తిగా పనికి రాకుండా పోయాయి. ప్రభుత్వం వరద బాధితులకు బియ్యం, కిరోసిన్ ఇచ్చి చేతులు దులుపుకొంటుందని, మగ్గాలు దెబ్బతినిపోయి ఆర్థికంగా నష్టపోయిన తమ పరిస్థితి ఏమిటా అని చేనేత కార్మికులు వాపోతున్నారు. తమను ఆదుకోవాలని చెప్పులరిగేలా ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు.

వరద బాధితులను వదిలండి!

వరద ముంపుకు గురైన గ్రామాల ప్రజలకు సహాయక చర్యలు చేపట్టడంలో అసమీతి, అశ్రద్ధలకు పాల్పడితే ఆ అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని తిప్పా కలెక్టర్ ఎం.రవిచంద్ర హెచ్చరించారు. వరద సహాయక చర్యలపై ఆయన విలేకరులతో మాట్లాడుతూ తొలివిడత పూర్తిగా దెబ్బతిన్న ఇళ్లు, పాక్షికంగా దెబ్బతిన్న

రెవెన్యూ ఉద్యోగులకు కలెక్టర్ సలహా

గృహాలకు నష్టపరిహారంతో పాటు 20 కిలోల బియ్యం, 5లీటర్ల కిరోసిన్ పంపిణీ చేసినట్లు చెప్పారు. ఇళ్లలోకి నీరు ప్రవేశించిన వారికి సహాయం అందించడంలో అనేక అడ్డంకులు వున్నాయని, పూర్తిగా సర్వే జరిపిన తర్వాత ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. ఇప్పటి వరకు పునరావాస చర్యలకోసం 70కోట్ల 20లక్షల రూపాయలు విడుదల చేశామన్నారు. వ్యవసాయం, పండ్లతోటలు, ఆక్వా కల్చర్, పొగాకు పంటల నష్టాలపై ప్రత్యేక బృందాలు సర్వే జరుపుతున్నాయన్నారు. చెరువుల, కాల్వల మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ సహాయక చర్యల్లో ఎవరైనా, ఎక్కడైనా అవినీతికి పాల్పడితే ఉపేక్షించేదిలేదని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు.



ఓం శ్రీ సాయీశ్వరాయ నమః

పుణ్యదంపతులనస్మృత్యర్థం శ్రద్ధాంజలి

పవిత్ర కార్తీక మాసంలో
శ్రీ శివ సాయుజ్యమొందిన పుణ్యదంపతులైన
మా తల్లిదండ్రులను స్మరించుకుంటూ
వారి పవిత్ర ఆత్మ భగవంతుని
దివ్య పాద పద్మముల చెంత సదా సుఖ
శాంతులను పొందాలని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ చాకిరాల రామయ్య గారు
మరణం: 28-11-1997

కీ॥శే॥ శ్రీమతి చాకిరాల పెంచలమ్మ గారు
మరణం: 13-11-1999

పుత్రులు - కోడళ్ళు
చాకిరాల సుబ్రహ్మణ్యం - పరమేశ్వరి
చాకిరాల బాలసుబ్రహ్మణ్యం - నాగవేడి
చాకిరాల వేంకటేశ్వర్లు - ప్రమీల

పుత్రికలు
వరిగొండ గౌరిసుధమ్మ
Wo. Late వరిగొండ రాఘవయ్య
మరియు మనుమలు, మనుమరాండ్రు
మనిమనుమలు, మునిమనుమరాండ్రు.

నవాబుపేట, నెల్లూరు -2. సెల్ : 9949369307

అష్టమ వర్ధంతి

సంస్మృతి



నీవులేని
ఈ జీవితం
ఎంత శూన్యమో...

నిన్ను మరువలేని
నీ భర్త

జీపాళెం అన్నపూర్ణమ్మ

మరణం : 16-11-1999


జీపాళెం రామకృష్ణారెడ్డి

ప్రత్యేక పెళ్లిపత్రిక

ఎవరి ఇంట వివాహ వేడుకలు జరిగినా అందులో ప్రధానమైనవి ఆహ్వాన పత్రికలు. తమ కుమార్తె, కుమారుల పెళ్లికి వచ్చి వధూవరులను ఆశీర్వదించమని కోరుతూ బంధు వర్గానికి, మిత్రులకు, శ్రేయోభిలాషులందరిని



మామూలు పెళ్లి పత్రికలకు భిన్నంగా అచ్చువేయించి బంధు మిత్రులకు పంపిస్తుంటారు. శేషయ్యగుప్త మాత్రం కొంచెం భిన్నంగా ఆహ్వాన పత్రిక కవర్ నుంచి పెళ్లి పత్రిక వరకు అన్నింటా తన సృజనాత్మకతను జోడించి ప్రత్యేకంగా తయారు చేయించాడు. పెళ్లి హడావిడిలో బాగా దగ్గరైన వారిని, ప్రత్యేకత. ఈ పెళ్లి పత్రికలలో మరో ప్రత్యేకత దాగి వుంది. అదేంటంటే ఆహ్వాన పత్రిక పంపేవారి ఇష్టదైవాన్ని ఆయా వ్యక్తుల పెళ్లి పత్రికలపై ముద్రించడం. హిందువులకు వారి వారి ఇష్టమైన దేవుళ్లను, దేవతలను, ముస్లిం, క్రిస్టియన్ దేవుళ్ల ఫోటోలు ప్రింట్ చేయించాడు శేషయ్య. ఏనేందుకు, చూసేందుకు కొత్తగా వుంది అనిపించిందా, ఈ ప్రయత్నం వెనుక ఎంతో కృషి పట్టుదల దాగివున్నాయి. ఒకరిద్దరు ఫోటోలైతే సంపాదించవచ్చు. అలాంటిది తాను పెళ్లి పత్రికలు పంపాలనుకొన్నవారి ఫోటోలు, వారు కొలిచే దేవుళ్లను, ఇతర వివరాలు సంపాదించాలంటే ఎంత కష్టపడాలో మాటల్లో చెప్పలేం. వెరైటీ పత్రికలను తయారు చేయించిన శేషయ్య ఈ పెళ్లి పత్రికను ఒక మధుర జ్ఞాపకంలా, ప్రతి ఒక్కరూ పదికాలాల పాటు దాచుకోవాలనే ఇంత కష్టపడి చేశానని చెబుతున్నాడు. పురికొల్పిన బుద్ధి, తపనకో రుది అని



పెద్దలెప్పుడో చెప్పారు. కొత్తరకం పెళ్లి పత్రికలను తయారు చేయించడం వల్లే శేషయ్య గుప్త వార్తల్లోని వ్యక్తయ్యారు. లేకుంటే ఆయన గురించి అందరూ మాట్లాడుకోరు గదా?

ఆహ్వానించేందుకు పెళ్లి పత్రికలను ముద్రించి పంచడమనేది అనాదిగా వస్తున్న ఆచారం. చుట్టుపక్కల వారిని దేశవిదేశాల్లో వున్న వారిని పెళ్లికి రమ్మని చెబుతూ ఈ ఆహ్వాన పత్రికలను పెళ్లి కుమార్తె తరపున, పెళ్లి కుమారుని తరపు వారు పంపుతుంటారు. మొదట్లో బ్లాక్ అండ్ వైట్‌లో ఈ పెళ్లి పత్రికలు ముద్రించే వారు. కాలక్రమేణా వివిధ రంగులతో ఆహ్వాన పత్రికలను ముద్రించడం జరుగుతున్నది. పదికాలాల పాటు ఆహ్వాన పత్రాన్ని వదిల పరచుకొనేలా తన సృజనాత్మకతతో తయారు చేయించి తనకుమారుని పెళ్లికి ఆహ్వానిస్తున్నాడు నెల్లూరు రూప్ కళా టెక్స్‌టైల్స్ అధినేత నూకల శేషయ్య గుప్త. సాధారణంగా వధూవరుల పేరు, పెళ్లి ముహూర్తం, వివాహ వేదికలను సన్నిహిత మిత్రులను మరచి పోవడం జరుగుతుంటుంది. పెండ్లి పత్రిక పంపేవారి పేరు, భార్యా భర్తల పేర్లతో పాటు ఇంటి యజమాని ఫోటోను వధూవరుల ఫోటోలతో పాటు ముద్రించడం ఈ పెళ్లి పత్రికల

సరికొత్త ఫైళ్లు




ప్రతి వస్తువును దాచుకొనేందుకు కప్ బోర్డులు, బీరువాలు తదితర సామాగ్రి వున్నట్లే విలువైన సమాచారం నిక్షిప్తమై వుండే పేపర్లను భద్రపరచడం అతిముఖ్యమైన పని. కార్యాలయాలు, పరిశ్రమలు, వ్యాపార వాణిజ్య సంస్థలు చివరకు ఇంటికి సంబంధించి ఆర్థిక లావాదేవీలు, ఇతరత్రా విలువైన సమాచారం వుండే పేపర్లను, డాక్యుమెంట్లను దాచుకోవడానికి ప్రతి ఒక్కరూ ప్రాధాన్యతనిస్తారు. విలువైన పేపర్లను జాగ్రత్త పరచేందుకు మొదట్లో పెద్దగా వస్తువులు వాడుకలో వుండేవి కావు. టేబుల్ సొరుగులు, బీరువాలలో మాత్రమే వీటిని దాచిపెట్టేవారు. మార్పులు చోటు చేసుకొంటున్న సందర్భంలో ప్రతి పేపర్‌ను భద్రపరచేందుకు, పదిలంగా వుంచేందుకు ఎన్నోరకాల ఫైళ్లు అందుబాటులోకి వచ్చాయి. హోల్డర్లు, ఎన్వలప్స్ మొదలు అనేక రకాల ఫైళ్లు కొత్త కొత్తవి మార్కెట్‌లోకి వచ్చి వున్నాయి. పలు కంపెనీలు ఈ హోల్డర్లను, ఫైళ్లను తయారు చేయడం జరుగుతుంది. సోల్ కంపెనీ తయారుచేసే వివిధ మోడల్స్ అందరిని విశేషంగా ఆకర్షించడంతో పాటు, కార్యాలయాలు, ఇతర సంస్థల్లో పేపర్లను వుంచుకొనేందుకు అనువుగా వుండటంతో ఈ కంపెనీ ఉత్పత్తులను ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. ప్రెజెంటేషన్ హోల్డర్లు, క్లిప్ ఫైల్స్, రింగ్ బైండర్స్, రిపోర్టు ఫైల్స్, కవర్లు, బిజినెస్ కార్డ్ హోల్డర్లు, ఎక్స్‌పాన్షన్ ఫైళ్లు, డాక్యుమెంట్ ఫైళ్లు రకరకాల మోడల్స్‌లో వచ్చి వున్నాయి. ముఖ్యంగా ఎక్స్‌పాన్షన్ ఫైళ్లు అయితే ఎక్కువ సంఖ్యలో విలువైన పేపర్లను పెట్టుకొనేందుకు అవకాశం వుండటంతో పాటు ఎక్కడికైనా తీసుకెళ్లేందుకు బ్యాగ్‌లాగా ఉపయోగపడుతున్నాయి. వీటితో పాటు సిడి హోల్డర్లు, ర్యాకులు, పెన్‌స్టాండ్లు, సపోర్టర్లు వెరైటీ మోడల్స్ ట్రంకురోడ్డులోని న్యూ వెంకట్రామా అండ్ కోలో దొరుకుతున్నాయి. మూడు వందల నుంచి వెయ్యి రూపాయలకు పైగా ధరల్లో ఈ ఫైళ్లు వున్నాయి.



బంగారు కొనుగోలుకు భలే ఛాన్స్!

బంగారం ధరలు రోజురోజుకు చుక్కలనంటుతున్నాయి. ఎప్పటికప్పుడు ధర పెరగడమే తప్ప, తగ్గే సూచనలే కనపడడం లేదు. బంగారు నగలను చేయించుకోవాలనుకొనే వారు, కొత్త మోడల్స్‌ను ధరించాలని ఉత్సాహపడేవారికి పెరుగుతున్న బంగారు ధరలు ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. బంగారు ధర తారాస్థాయికి చేరుకుంటుండడంతో బంగారుపై మోజు వుండి ఎప్పటికప్పుడు కొత్త నగలను కొనుగోలు చేసే వారు సైతం ఊహించని విధంగా పెరిగిన బంగారు ధరకు బంగారు అంగళ్ల వైపు వెళ్లేందుకు వెనుకాడుతున్నారు. పండుగలు, పెళ్లిళ్ల సీజన్‌లో కళకళలాడాల్సిన బంగారం అమ్మే షాపులు ఖాతాదారులు లేక వెలవెల పోతున్నాయి. దీపావళి పండుగ రెండు రోజుల ముందుగా వచ్చే ధన త్రయోదశి రోజున ఎక్కువ మంది నగలను కొనుగోలు చేసి లక్ష్మీ పూజ చేసుకొంటారు. అలాంటిది పెరిగిన బంగారు ధరల కారణంగా ఎవ్వరూ గత యేడాది జరుపుకొన్నంతగా, ఈ యేడాది ధన త్రయోదశిని, లక్ష్మీ పూజను చేసుకోలేక పోయారన్నది వాస్తవం. పెళ్లిళ్ల సందర్భంగా నగలను కొనేందుకు వచ్చేవారు తగ్గిపోయారు. పెరిగిన ధరలకు బెంబేలెత్తుతున్న పరిస్థితుల్లో బంగారం వ్యాపారం స్తబ్దుగా వుంది. ఈ పరిస్థితుల్లో నెల్లూరు మండపాల వీధిలోని జైన్ సిల్వర్ ప్యాలెస్ వారు పెరుగుతున్న బంగారు ధరలతో ఏమాత్రం సంబంధం లేకుండా ఖాతాదారుల కోసం ప్రత్యేకంగా 916 హాల్‌మార్క్ బంగారాన్ని గ్రాము 901 రూపాయలకే అందించేందుకు ముందుకు వచ్చారు. రోజురోజుకు బంగారం ధరలో వస్తున్న మార్పులతో సంబంధం లేకుండా 901 రూపాయలకే అమ్మకాలు సాగిస్తుండడంతో నెల్లూరు మహిళలు జైన్ సిల్వర్ ప్యాలెస్‌ను పెద్ద సంఖ్యలో సందర్శిస్తున్నారు. ఈ ఆఫర్ వారం రోజుల పాటు మాత్రమే వుంటుందని జైన్ సిల్వర్ ప్యాలెస్ నిర్వాహకులు చెప్పారు.





సామాన్య, మధ్యతరగతీయులకు 'ధరా'ఘాతం!

నిత్యావసర వస్తువులు, కూరగాయలు, బియ్యంతో పాటు మాంసాహార ధరలు ఒక్కసారిగా పెరిగి పోవడంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు విలవిలలాడిపోతున్నారు. గత వారం పదిరోజులుగా పెరిగిన ధరలను పోల్చిచూస్తే శాఖాహారం కన్నా మాంసాహారం ధరలే కాస్త తక్కువగా కనిపిస్తున్నాయి. వర్షానికీ, బెంగుళూరు, చిత్తూరు నుంచి వచ్చే కూరగాయలకు ఏమాత్రం సంబంధం లేకపోయినా వీటి ధరలు అమాంతంగా పెరిగిపోయాయి. నెల్లూరు చుట్టుప్రక్కల ప్రాంతాల్లో పండే వంకాయలు ఏకంగా కిలో ముప్పై రూపాయలు అమ్ముతున్నారు. 250 గ్రాములు స్కిన్‌లెస్ చికెన్ 20 రూపాయలకు దొరుకుతున్నా వంకాయలు మాత్రం దొరకడం గగనకుసుమమయ్యింది. నెల్లూరు మార్కెట్‌కు బయట ప్రాంతాలనుంచి వచ్చే వందిరి చిక్కుళ్లు కిలో 35 రూపాయలు, బీన్స్ 25, క్యారెట్ 25, వుర్లగడ్డలు 15, చేమగడ్డలు 15, బెండకాయలు 14, బీట్‌రూట్ 10, క్యాబేజీ 10 రూపాయలు నిలబెట్టి అమ్ముతున్నారు. అల్లం 50, పచ్చిమిర్చి 40 రూపాయల దగ్గర స్థిరంగా వున్నాయి. ఎర్రగడ్డలు కాస్త పచ్చివి రకాన్ని బట్టి 14 రూపాయల నుంచి 20 రూపాయల వరకు అమ్ముతున్నారు. విపరీతంగా రేట్లు గుంజేస్తున్నా తూకం మాత్రం నెల్లూరు ఎ.సి.మార్కెట్‌లో ఖచ్చితంగా తూయరుగా?

ఇక నిత్యావసరాల విషయానికొస్తే మినపపప్పు, కందిపప్పు రెండో రకం కిలో 45 రూపాయలమ్ముతున్నారు. పెసలపప్పు 40, వేరుశనగపప్పు 46, పచ్చి శనగపప్పు 42, తినే శనగపప్పు 45, ఎండుకొబ్బరి 45, తెల్లగడ్డలు 100, చింతపండు 70, మిర్చి 70 రూపాయలు, చక్కెర 16 రూపాయలు, సన్‌ఫ్లవర్ ఆయిల్ లీటరు 65 రూపాయలు అమ్ముతున్నారు. చింతపండు, ఎండుమిర్చి రేట్లు కొండెక్కి కూర్చోవడంతో సామాన్యులు పచ్చడి నూరుకోవడం కూడా కష్టంగా మారింది.

నిత్యావసరాలకు తోడు బియ్యం, కూరగాయలు, కోడిగుడ్లు, మాంసం, చేపలరేట్లు ఒక్కసారిగా పెరిగిపోవడంతో ఏం తిని బతకాలో జనానికి అర్థం కావడం లేదు.

సామాన్య, మధ్యతరగతీయులు ప్రీతిగా తినే కోడిగుడ్డు ధర 2.50పైసలకు తగ్గకపోవడంతో వీటిని గూడా ఆదివారం వూట వండుకోవాల్సి వస్తుంది. వర్షాలు పడ్డాక చేపలు రేటు తగ్గాల్సింది పోయి పెరిగిపోయాయి. గండి, బొచ్చె కిలో 50 రూపాయలు అమ్ముతుంటే కొరమేను 150, బొమ్మిడాయలు 250 రూపాయలకు తగ్గడం లేదు. రొయ్యలు 150 రూపాయల ధర పలుకుతున్నాయి. కటవ ధర 200 రూపాయలు స్థిర పడిపోతే, చికెన్ ధర పంద, ఏనళ్ళి రూపాయల మధ్య దోబూచులాడుతుంది.

నెల్లూరులో ఏపరీతంగా పెలిసిన బియ్యం అంగేళ్ల వల్ల ప్రజలకు మేలు చేకూరకపోగా అన్యాయం జరుగుతుంది. కిలో 14 రూపాయలు అమ్మిన జిలకర మసూరిని వ్యాపారులం దరూ రింగ్‌గా మారి 19 రూపాయలుగా అమ్ముతున్నారు. సన్నాలు కిలో 17 రూపాయలకు తగ్గించడం లేదు. కావలి, గుడూరులతో పోలిస్తే నెల్లూరులోనే బియ్యం రేట్లు ఎక్కువగా వున్నాయి. ఫత్తేఖాన్ పేటలోని రైతుబజారులో

తొరవ 14వ పేజీలో



తొండెక్కిన కూరగాయల ధరలు.



ఉల్లిఘాటు తగ్గదాయే!



మీటరు బిగించాలంటే సిబ్బంది చేయితడపాల్సిందే!

ట్రాన్స్‌కో సిబ్బంది చేతివాటం

నెల్లూరు నగరంలో కొత్తగా విద్యుత్ కనెక్షన్ తీసుకోవడం కష్టతరమయ్యింది. మామూలుగా దరఖాస్తు చేస్తే ఇవ్వడం లేదు. కాళ్లు అరిగేలా విద్యుత్ భవన్ చుట్టూ తిరిగినా పట్టించుకోవడంలేదు. కానీ సిబ్బంది చేతులు తడిపితే మాత్రం కనెక్షన్ ఇచ్చేస్తున్నారు. నగరంలో కొత్తగా డొమస్టిక్ కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకొనేవారు అప్లికేషన్ ఫీజు కింద 25 రూపాయలు, ఒక కిలో వాట్ విద్యుత్ వాడకానికి 12 వందల రూపాయల డిపాజిట్‌తో పాటు మరింత మొత్తం సెక్యూరిటీ డిపాజిట్‌ను చెల్లించాలి. కమర్షియల్ కనెక్షన్లకైతే రెండు రూపాయలు డిపాజిట్, మరింత మొత్తం సెక్యూరిటీ డిపాజిట్‌గా చెల్లించాలి. ఇవే కాకుండా మీటరు, వైరు కూడా వినియోగదారులే కొనుక్కోవాలి. ఇంత ఖర్చుపెడుతున్నా మీటరు ఇంట్లోనో, అంగట్లోనో బిగించడానికి, స్తంభం ఎక్కి కనెక్షన్ ఇవ్వను వెయ్యి రూపాయలను లైనుమెన్లు డిమాండ్ చేస్తున్నారు. ఈమొత్తం ఇస్తేనే విద్యుత్ వెలుగులు ప్రసరింపజేస్తున్నారు. పాతరోజుల్లో విద్యుత్‌శాఖనే మీటర్లు, స్తంభం నుంచి మీటరు వరకు పట్టీవైరును వినియోగదారులకు ఇచ్చేది. ఇవి నాణ్యంగా వుండేవి. పాత పద్ధతికి స్వస్తిచెప్పి కొత్త పద్ధతుల్లోకి రావడం వల్ల వినియోగదారులే నష్టపోతున్నారు. కొత్త కనెక్షన్ కోసం దరఖాస్తు ఇచ్చే సమయంలోనే ట్రాన్స్‌కో కార్యాలయంలోని సిబ్బంది ఈ వ్యవహారమై బేరసారాలు కుదుర్చుకొని ఆ తర్వాత దరఖాస్తును ఇస్తున్నట్లు అలజడిగా వుంది. ట్రాన్స్‌కో వుద్యోగులు బాహాటంగానే అవినీతికి పాల్పడుతున్నా వున్నతాధికారులు చూసీచూడనట్లుండడం బాధాకరం.


బాలాజీనగర్‌లో భయం... భయం!

నెల్లూరు బాలాజీనగర్‌లోని అడ్డరోడ్డుల్లో మహిళలు, విద్యార్థినులు ఒంటరిగా తిరగను భయపడి పోతున్నారు. గత మూడేళ్లుగా ఈ ప్రాంతంలో ఉదయాన్నేలేచి ఇంటి ముందు ముగ్గులు వేసుకొనే మహిళల మెడల్లోని బంగారు సరుళ్లు లాక్కొని వెళ్లడంతో దొంగల ముఠా తన పని ఆరంభించింది. పుట్టవీధి, గీతాంజలి స్కూల్ వీధి, ఆనంద్ మార్గ్ ఆశ్రమం వీధుల్లో కాలేజికి వెళ్లే విద్యార్థినులు,



ఆఫీసులకు వెళ్లే మహిళల బంగారు చైన్లు వందకుపైగా లాక్కెళ్లారు. సిక్స్‌టౌన్ పోలీసులు కొన్ని ఫిర్యాదులు తీసుకొంటారు. మరికొన్ని తీసుకోరు. వీటిని దర్యాప్తు చేయరు. దొంగలను పట్టుకోరు. బాలాజీనగర్‌లో మినహా మరే ప్రాంతంలోనూ ఇంత ఎక్కువగా మహిళల మెడల్లోని చైన్లు లాక్కొని వెళ్లడం జరగడం లేదు. ఒక్కసారిగా నగరంలో దొంగతనాలు తగ్గిపోయాయని చెప్పే సిసిఎస్ సిఐ వెంకటేశ్వర్లు బాలాజీనగర్‌లోని చైను దొంగలను ఎందుకు పట్టలేకపోతున్నారో?

పోలీస్ శాఖలో ప్రక్షాళన



పోలీసుల్లో గుబులు.

పోలీసుశాఖలో ప్రక్షాళనకు ఎస్పీ మల్లారెడ్డి శ్రీకారం చుట్టారు. ఈ పరిణామం ఆ శాఖలోని సిబ్బందికి ఆందోళన కలిగిస్తుంది. పోలీసు శాఖలో అవినీతి పెచ్చుపెరిగి పోయింది. దీన్ని అరికట్టకపోతే పోలీసుశాఖ మరీ చులకనై పోతుందని భావించిన ఎస్పీ, జిల్లాలోని పోలీసు అధికారుల పనితీరుపై స్పెషల్ బ్రాంచ్ పోలీసుల నుంచి నివేదికలు తెప్పించుకొన్నట్లు తెలిసింది. అడ్డుఆవు లేకుండా అవినీతికి పాల్పడుతున్న వారిపై రెండో కంటికి తెలియకుండానే ఎస్పీ వేటు వేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో పోలీసులు తమకు సంబంధం లేని విషయాల్లో జోక్యం చేసుకోవడంతో కొత్త సమస్యలు తలెత్తుతున్నాయి. వీటిపైన ఎస్పీ దృష్టి పెట్టారు. గత మాసంలో జరిగిన క్రైం మీటింగ్‌లో హద్దులు దాటుతున్న పోలీసు అధికారులను ఎస్పీ సుతిమెత్తగా మందలించడం వెనుక ముందుగానే తెప్పించుకొన్న సమాచారం కారణమంటున్నారు. ఎస్పీని 'దొర' అనే పద్ధతికి స్వస్తి చెప్పమని 'సార్' అంటే సరిపోతుందని ఈ మీటింగ్‌లో పాల్గొన్న ఎస్ఐలకు ఎస్పీ సూచించారు. పోలీసులకు నెల మామూళ్లు జిల్లా వ్యాప్తంగా ఎక్కడెక్కడ నుంచి వస్తున్నాయన్న దానిపై ఎస్పీ ఒక నివేదిక తెప్పించుకొన్నట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. ఫిర్యాదుదారులతో మర్యాదగా మసలుకోమని ఎస్ఐ, సిఐ, డిఎస్పీలకు సూచించారు. తెప్పించుకొనే సమాచారం మీదే ఆధారపడక స్వయంగా ఆయనే స్టేషన్ల తనిఖీకి వూనుకొంటు

తొరవ 14వ పేజీలో



మేషం
(అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం)

ధనాదాయం పెరుగుతుంది. సంఘంలో గౌరవ మర్యాదలు ఇనుమడిస్తాయి. ఆత్మవిశ్వాసం అధికమవుతుంది. పదిమందికి సాయం చేయడానికి ముందుకు వస్తారు. భార్యాభర్తల మధ్య చిన్న చిన్న తగాదాల అవకాశముంది. సోదరుల మూలంగా కష్టనష్టాలుండవచ్చు. మాతృప్రేమకు నోచుకుంటారు. తల్లి ఆరోగ్యం చక్కగా వుంటుంది. వ్యాపారులు పోటీలను సులభంగా అధిగమిస్తారు. పనివారి తోడ్పాటు చక్కగా వుంటుంది.



వృషభం
(కృత్తిక 2,3,4 పా., రోహిణి, మృగశీర్ష 1,2 పా.)

ఆత్మవిశ్వాసంతో అన్నిపనులు సాధించుకొంటూ వెళతారు. సాధారణ ధనాదాయంతో పాటు ఊహించని దారుల నుండి ఆదాయం ఉంటుంది. సంతానానికి అనారోగ్య సూచన. తెలివితేటలు చక్కగా ఫలిస్తాయి. దైవదర్శనాది కార్యాల్లో పాలు పంచుకొంటారు. ప్రయాణాలు శారీరకంగా అలసట నిచ్చినా మానసికంగా సుఖసంతోషాల్ని అందిస్తాయి. అర్ధంకులతో ఆగిపోయిన పనులు సుఖాంతంగా ముగుస్తాయి. కీర్తిప్రతిష్ఠలు పెరుగుతాయి.



మిథునం
(మృగశీర 3,4 పా., ఆర్ద్ర పునర్వసు 1,2,3 పా.)

భార్యాభర్తల మధ్యవుంటూ వచ్చిన మనస్పర్థలు, సమస్యలు ఒక కొలిక్కి వస్తాయి. ఆరోగ్య విషయంలో ముందు కంటే కొంత మెరుగు. నూతన కార్యక్రమాల్లో అభిరుచి చూపిస్తారు. మానసిక శాంతి అధికమవుతుంది. వ్యక్తిగత రిలేషన్స్ పెరుగుతాయి. సంతానానికి వివాహాదులు నిశ్చయింపబడుతాయి. ధనాదాయం తృప్తికరంగా వుంటుంది. అప్పులు తీరుస్తారు. రాజకీయులు నూతనోత్సాహాన్ని ప్రదర్శిస్తారు.



కర్కాటకం
(పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేషలు)

ఇన్నాళ్లుంటూ వచ్చిన ధనాదాయలోపం తగ్గుతుంది. సంప్రదాయేతరమైన పనుల్లో మనసుపోనిస్తారు. సంతానానికి చాలా మంచి కాలం. వివాహాదులు నిర్ణయమౌతాయి. బంధుమిత్రుల మధ్య గౌరవ మర్యాదలు ఇనుమడిస్తాయి. అనవసరపు ఖర్చులు ఉండవచ్చు. దూరప్రయాణాలు ఫలవంతమై ఆనందాన్నిస్తాయి. కోపావేశాలు తగ్గుముఖం పడతాయి. వస్తువుల్ని పోగొట్టు కొంటారు. విద్యార్థులు ఉత్సాహశక్తితో చదువుతారు.



సింహం
(మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం)

కోర్టు కేసుల్లో గెలుపు తథ్యం. సంతాన మూలక సుఖం వుంటుంది. సాధారణంగా అన్ని విధాల సుఖసంతోషాలుంటాయి. ఆవేశాలకు గురికావద్దు. ఉద్యోగాలు ఎదురుచూసే వారికి మంచి ఉద్యోగావకాశాలు. కుటుంబ సభ్యుల అవసరాలు తీరుస్తారు. సోదరుల తోడ్పాటు వుంటుంది.ఎలక్ట్రానిక్ పరికరాలు కొంటారు. ఇరుగుపొరుగు వారితో సమస్యలుంటాయి. వృత్తిపరులు చక్కగా రాణిస్తారు. విద్యార్థులకు యోగ కాలం.



కన్య
(ఉత్తర 2,3,4 పా., హస్త, చిత్త 1,2 పా.)

భాగస్వాముల మధ్య వుంటూ వచ్చిన సమస్యలు కనుమరుగవుతాయి. వ్యాపార విస్తరణకు నూతన మార్గాలను తొక్కుతారు. ఉద్యోగులు వీరావేశంతో తమ పనులు చేసి చూపుతారు. తోటి వారితో జాగ్రత్త అవసరం. విదేశీ సంబంధిత వ్యాపారులు లాభార్జన దిశగా నడుస్తారు. కళాకారులకు ప్రోత్సాహకరమైన వారం. ఈరాశి వారు ప్రతి పనిలో ఉత్సాహంతో ముందడుగు వేస్తారు. ఆగిపోయిన పనులన్నింటినీ పూర్తిచేస్తారు.

వారఫలాలు

తేది 17-11-2007 నుంచి 23-11-2007 వరకు వృశ్చికంలో రవి; కన్యలో శుక్రుడు; తులలో బుధుడు; మిథునంలో కుజుడు; వృశ్చిక, ధనస్సుల్లో గురువు; సింహంలో శని, కేతువులు; కుంభంలో రాహువు; మకర, కుంభ, మీన, మేషాల్లో చంద్రుడు సంచరిస్తారు.

పంచాంగం

21 ఉత్థాన ఏకాదశి.
22 చిలుక ద్వాదశి.
23 శ్రీసత్యసాయిబాబా జన్మదినం.

శుభ ముహూర్తాలు

17, 21తేదీలలో తులా లగ్నాన తెల్లవారుమున 5.00గం॥ల నుంచి 6.00గం॥ల వరకు శుభముహూర్తాలున్నాయి.

నవంబరు తిథులు
కార్తీక శుద్ధ

17	శని	సప్తమి	సా.4.02గం.ల వ
18	ఆది	అష్టమి	మ.3.41గం.ల వ
19	సోమ	నవమి	మ.2.35గం.ల వ
20	మంగళ	దశమి	మ.12.44గం.లవ
21	బుధ	ఏకాదశి	సా.10.13గం.ల వ
22	గురు	ద్వాదశి	సా.7.07గం.ల వ
		త్రయోదశి	తె.3.35గం.ల వ
23	శుక్ర	త్రయోదశి	రా.11.47గం.ల వ

పి.ఎం.గోపాలాచారి,
16/1020, పొగతోట, నెల్లూరు - 1.
E-mail:maripmgg@yahoo.com



తుల
(చిత్త 3,4పా. స్వాతి, విశాఖ 1,2,3 పా.)

కుటుంబంలో సుఖసంతోషాలు తాండవిస్తాయి. కళత్ర సంబంధం బాగా వుంటుంది. వ్యవహారాలు అధికం. ఆదాయాన్ని పెంచడానికి ప్రయత్నాలు చేస్తారు. అలసటకు అవకాశాలు. భవదింతన, యోగాది కార్యక్రమాల్లో పాల్గొంటారు. గృహనిర్మాణ కార్యాలు పూర్తవుకొంటాయి. నూతన మిత్రుల పరిచయం వుంటుంది. అర్ధదిర్ఘంగా సాగిన పనులు సజావుగా సాగుతాయి. విద్యార్థులకు చదువు బాగా సాగుతుంది.



వృశ్చికం
(విశాఖ 4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ధనాదాయం అధికమవుతుంది. ఉద్యోగాల్లో సమస్యలుండవచ్చు. సాధారణ విషయాల్లో అర్ధంకులు తొలుగుతాయి. కుటుంబ సభ్యులతో వినోదాల్లో పాల్గొంటారు. మిమ్మల్ని తక్కువ చేసి మాట్లాడిన వారికి తగిన బుద్ధి చెప్తారు. చూసిన పనుల్ని శ్రమపడి అయినా పూర్తిచేస్తారు. ప్రయాణాల విషయంలో జాగ్రత్త అవసరం. మాతృ సంబంధీకులతో సమస్యలు తప్పవు. ఊహించని ఖర్చులుంటాయి. రాజకీయులు జాగ్రత్తగా మసలు కోవాలి.



ధనుస్సు
(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

నూతనోత్సాహం వెల్లబుకుతుంది. నిర్వహణాసామర్థ్యం అధికమవుతుంది. సమాజంలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి. ఎన్ని సమస్యలనైనా ఇట్టే తీర్చివేస్తారు. అప్పుల్ని తీరుస్తారు. గృహోపకరణాలు కొంటారు. అవసరమైన ధనప్రాప్తి వుంటుంది. దూరప్రయాణాలు హాయిగా సాగుతాయి. ఇంటాబయటా గౌరవ మర్యాదలకు కొరత వుండదు. తండ్రి వంటి వారితో సమస్యలుండవచ్చు. విద్యార్థులకు ప్రోత్సాహం ఇనుమడిస్తుంది.



మకరం
(ఉత్తరాషాఢ 2,3,4 పా., శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.)

భార్యాభర్తల మధ్య అన్యోన్యత పెరుగుతుంది. ఆస్తి అమ్మకాలు జరిగే అవకాశాలున్నాయి. శ్రమతో కూడిన పనుల్ని సులభంగా నిర్వహిస్తారు. సంతానమూలక సుఖం ఉంటుంది. వివాహాది శుభకార్యాచరణలో పాల్గొంటారు. మానసిక చింత, అనవసరపు సందేహాలకు తావీయవద్దు. సోదరుల సాయం అందుతుంది. వారసత్వపు ఆస్తి గొడవలు సులభంగా తీరుతాయి. ఉద్యోగులకు శ్రమ తగ్గుతుంది. తోటివారితో సామరస్యం పాటించండి.



కుంభం
(ధనిష్ఠ 3,4 పా., శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పా.)

కొత్త ఆస్తి, సంపదలు చేకూరుతాయి. సోదరులకు అన్ని విధాల తోడ్పడుతారు. స్థిరాస్తి గొడవలు తీరుతాయి. భార్యాభర్తల మధ్య చిన్న చిన్న సమస్యలు తలెత్తుతూనే వుంటాయి. గృహనిర్మాణాదుల్లో పాల్గొంటారు. భవిష్యత్తుకు మంచి ప్రణాళికలు ఏర్పరుచుకొంటారు. రాజకీయుల సామర్థ్యం చక్కగా బహిర్గతమవుతుంది. సంతాన ప్రాప్తి అవకాశాలున్నాయి. కళాకారులు తమ ప్రతిభను చాటుకొంటారు. పుణ్యక్షేత్ర దర్శనం.



మీనం
(పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

గొప్పవారి సహకారం లభిస్తుంది. రాజకీయులు అతిజాగ్రత్తగా మెలగాలి. పైవారికి మీమీద చాడీలు చెప్పేవారున్నారు. వ్యాపారులకు ఇన్నాళ్ల నుంచీ వచ్చిన గొడవలు తగ్గి భాతాల పెరుగుదల వుంటుంది. భాగస్వాముల సాయం అందుతుంది. ఉద్యోగులుపై అధికారుల మెప్పు పొందుతారు. నూతన అవకాశాలు లభిస్తాయి. కళాకారులు, వృత్తిపరులు చక్కగా రాణిస్తారు. ఆరోగ్య విషయంలో ఊపిరితిత్తుల బాధలు, హృదయ బాధలుండవచ్చు.

అల్లసాని మరుల తీగ ఈ కాలంలో దొరకదు!

ఎస్.డి.ఎస్.బాషా హైదరాబాద్

* *నేనొక అమ్మాయిని ప్రేమిస్తున్నాను. తను లెక్క చేయడం లేదు. ఆమె నా ప్రేమకు బానిస కావాలి. తాయెత్తులు, మంత్రాలు, మందులు వున్నాయా?*

వాస్తు, జ్యోతిష్య గ్రంథాలలో ప్రేమించడానికి ఏ యంత్రాలు, తాయెత్తులు లేవు. అల్లసాని పెద్దన కాలం నాటి 'మరుల తీగలు' ఈకాలం దొరకవు. ప్రేమ కుతంత్రాలను కాదు, త్యాగాన్ని కోరుతుంది.

డి.ఉమాదేవి నెల్లూరు

* *అబ్బాయికి ఇది వరకటి జ్ఞాపకశక్తి లేదు. అమ్మాయి అయిష్టంగానే చదువుతోంది.*

ఇంట్లో ఉత్తర ఈశాన్యం బెడ్ రూంని రీడింగ్ రూముగా చేయండి. కుబేర యంత్రం మీ యింటి సమస్యల్ని పరిష్కరిస్తుంది. అబ్బాయికి ముత్యం, అమ్మాయికి గోమేధికం ధరింప జేయండి.

జి.శ్రీనివాసులు గూడూరు

* *అమ్మ ఆరోగ్యం నాకు విచారం కలిగిస్తోంది. ప్లాను పంపిస్తున్నాను,*

నైరుతి బెడ్‌రూమ్ అమ్మకు ఇవ్వండి. దక్షిణ, పశ్చిమాల్లో ఏదో ఒక కిటికీ ఏర్పాటు చేయండి. 'శక్తి' యంత్రం అమర్చుకోండి. అన్ని సమస్యలు పరిష్కరింప బడతాయి.

వి.రాజ్యలక్ష్మి కాకినాడ

* *ఉత్తరం మెట్లు వెనుక వైపు, దక్షిణ మెట్లు ముందు ఉన్నాయి. ఆగ్నేయం, ఈశాన్యం గేట్లు ఉన్నాయి.*

మీ యింటికి దక్షిణం మెట్లు మాత్రమే వాస్తు అనుమతిస్తుంది. ఉత్తరం మెట్లు అశుభం. ఆగ్నేయం గేటు మంచిది. ఈశాన్యం గేటు ఇతరుల ఇంట్లోకి ప్రవేశం. అది తీసి వేయండి.

వాస్తు సందేహాలు-సమాధానాలు
ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి
ఫోన్ : 2322345
సెల్: 94901 25878
4వ వీధి, గాయత్రినగర్
ఎ.కె.నగర్ పోస్టు, నెల్లూరు - 4.

కె.సుభాషిణి వెంకటగిరి

* *వారికి ఎన్నిసార్లు చెప్పినా వరదూషణ మానరు. మంచానపడి ఇప్పుడు పశ్చాత్తాప పడుతున్నారు.*

శాస్త్రీయతను తిరస్కరించడం ఎవరికీ మంచిది కాదు. వాయువ్యం ద్వారం ఉత్తర దిశకు అరిష్టం. పైపెచ్చు నైరుతి ద్వారం బలవంతంగా తమ్ముడికి ఏర్పాటు చేయడం అసందర్భం. ఒక సారి సైకియాట్రిస్టుకి చూపండి.

ఎస్.గీతాంజలి హైదరాబాద్

* *పశ్చిమదిశ యిల్లు. వాయువ్యం గేటు, ఎన్ని మెట్లుండాలి?*

ఏ దిశ యింటికైనా యజమాని జన్మ నక్షత్రం లేదా రాశిని బట్టి మెట్లు ఏర్పాటు చేసుకోవాలి. మీవారి పేరు బట్టి పశ్చిమం యింటికి అయిదు మెట్లు చాలు.

కె.శారద గుంటూరు

* *గృహ నిర్మాణమప్పుడు రోడ్డు కోణాన్ని చూడాలి కదా? యింటి నిర్మాణంలో ఏ సూత్రాలు పాటించాలి?*

వీధిపోట్లు, చూపులు ఉన్నప్పుడు మాత్రమే వీధి కోణాన్ని పాటించాలి. స్థలాన్ని చతురస్రం, దీర్ఘ చతురస్రాలుగా సరి చేసుకొని స్థల కోణానికి, గృహ కోణాన్ని సరిచేసుకోవడం సరైన పద్ధతి.

టి.లక్ష్మీకాంతమ్మ నాయుడుపేట

* *అమ్మాయి, అబ్బాయి ఇద్దరూ బాగుంటారు. ఆవిడ నిర్వాకమే సమస్యలు తెస్తోంది. పైగా ఎర్రని 9.కారెట్ రాయి వేసుకొని అందర్నీ భయపెడుతోంది.*

ఆవిడ చేతిరాయిని చూసి భయపడాల్సిన అవసరం ఏమిటి? అమ్మాయికి కుడి ఉంగరం వ్రేలికి పగడం, చిటికెన వ్రేలికి ముత్యం తొడిగించండి. అమ్మాయి మాటే నెగ్గుతుంది.

కవిత

"సోదరా! ప్రేమను పెంచుకో"

సోదరా! ప్రేమను పెంచుకో
సమాజంలో మమత - పంచుకో॥
కిసాన్ పొలంలో బురద పూసుకున్నా
జవాన్ ఆలంలో బూడిదై పోతున్నా
సమాజానికిస్తున్నారు -
స్వచ్ఛమైన ఆహారం, స్వేచ్ఛా విహారం॥
పశువులు మట్టిపైని గడ్డి తింటున్నా
తరువులు గడ్డిక్రింది మట్టి తింటున్నా
మన కిస్తున్నాయి -
మధురమైన ఫలాలూ, పృధులమైన ఫలాలూ॥
చదువూ సంస్కారం కల్గీ,
ధనమూ మనమూ కల్గీ,
పలురకాల పసందైన విందులు తింటూ
నీ సుఖాలూ సరదాలలో ఆనందంగా ఉంటూ
సోదరా! నీవేమిస్తున్నావు? లోకానికి?
హింస; దౌర్జన్యం; అశాంతి; వీనికి మారుగా
అహింస, చైతన్యం, శాంతి నేర్చుకో,
సోదరా! ప్రేమ పెంచుకో.

- నేలనూతల రామమూర్తి,
రిటైర్డ్ లెక్చరర్ - నెల్లూరు.

తల తిరిగేలా డ్రగ్ ఇన్స్‌పెక్టర్ సంపాదన!

మందుల షాపులలో నిషేధిత మందులను విక్రయించకుండా నియంత్రించాల్సిన డ్రగ్ ఇన్స్‌పెక్టర్ కార్యాలయం అవినీతి నిలయంగా మారింది.

డ్రగ్ ఇన్స్‌పెక్టర్ కార్యాలయం పరిధిలో ఏర్పాటుచేసే మందుల షాపులు, మెడికల్ ఏజెన్సీలకు లైసెన్స్ మంజూరు చేస్తుంటారు. లైసెన్స్ మంజూరు చేయాలంటే దరఖాస్తుదారులు తప్పనిసరిగా బి ఫార్మసీలో ఉత్తీర్ణులై వుండాలన్న ప్రభుత్వ నిబంధన వుంది. లైసెన్స్ పొందిన వ్యక్తి పేరుమీద ఇతరులు ఎవరు కూడా మందుల షాపులు ఏర్పాటు చేయకూడదు.

అయితే జిల్లా వ్యాప్తంగా బినామీ పేర్లతోనే మందుల షాపులు ఏర్పాటవుతున్నాయి. అనుభవం లేని వారు కూడా మందుల షాపులు నిర్వహిస్తుండడం వల్ల పలు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో డాక్టర్ లేకున్నప్పటికీ మందుల షాపు నిర్వాహకులు రోగులకు మందులు విక్రయిస్తుంటారు. వ్యాధి నివారణకు సరైన మందులు ఇవ్వక పోవడం వల్ల కొన్ని సందర్భాలలో వేసుకున్న మందులు వికటించి ప్రజలు ఆస్పత్రి పాలవుతున్నారు.

డ్రగ్ ఇన్స్‌పెక్టర్ ఇష్టానుసారంగా మందుల షాపులు, మెడికల్ ఏజెన్సీలకు అనుమతులు మంజూరు చేస్తుంటారు. దరఖాస్తులో పేర్కొన్న విధంగా కాకుండా ఇతర ప్రాంతాలలో షాపులు ఏర్పాటు చేస్తున్న సందర్భాలు కూడా వున్నాయి. జిల్లాలో 100 మెడికల్ ఏజెన్సీలు, 800 మందుల షాపులున్నాయి. మందుల షాపులకు ప్రతి అయిదు సంవత్సరాలకోసారి రెన్యువల్ చేసుకోవాల్సి వుంటుంది. ఇందుకు మూడు వేల రూపాయలు లైసెన్స్ ఫీజుగా చెల్లించాలి. ఈ మొత్తం గాక అనధికారికంగా అదనంగా మరో రెండువేల రూపాయలు డ్రగ్ ఇన్స్‌పెక్టర్ కార్యాలయ సిబ్బంది వసూలు చేస్తుంటారు. నెల్లూరు డ్రగ్ ఇన్స్‌పెక్టర్‌కు లంచాల రూపంలో సంవత్సరానికి 25లక్షల రూపాయలొస్తున్నాయంటే ఈ వుద్యోగమెంత హాయినో అర్థం చేసుకోవచ్చు.



నెల్లూరులోని డ్రగ్ ఇన్స్‌పెక్టర్ కార్యాలయం.

వసూలు చేసిన మామూళ్లను 70శాతం డ్రగ్ ఇన్స్‌పెక్టర్, 30శాతం కార్యాలయ సిబ్బంది వాటాలుగా పంచుకుంటారు. నెలవారి మామూళ్ల సకాలంలో అందుతుండడంతో మందులు షాపులను తనిఖీలు చేయడం లేదు. మందుల షాపుల నిర్వహణపై డ్రగ్ ఇన్స్‌పెక్టర్ పర్యవేక్షణ లోపించడంతో మందుల షాపు నిర్వాహకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. మందుల విక్రయాలలో కూడా చాలా వ్యత్యాసం కనిపిస్తుంది. ఒక షాపులో ఒక రేటుంటే మరో షాపులో అదేమందు మరో ధర వుంటుంది. రోగ నివారణకు వినియోగించే మందుల ధరల గురించి ప్రజలకు అవగాహన లేకపోవడంతో అధిక ధరలకు మందులను కొంటున్నారు.

జిల్లాలో వుండే డ్రగ్ ఇన్స్‌పెక్టర్‌తో నిమిత్తం లేకుండా అప్పుడప్పుడు విజయవాడ నుంచి ప్రత్యేక స్క్వాడ్ మందుల షాపులను తనిఖీచేసి అక్రమాలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేస్తుంటుంది. స్క్వాడ్ వచ్చే రాకను ముందుగా మెడికల్ ఏజెన్సీ నిర్వాహకులకు సమాచారం అందుతుంటుంది. దీంతో మిగిలిన మెడికల్ షాపుల నిర్వాహకులను అప్రమత్తం చేయడంలో జాగ్రత్తలు తీసుకుంటారు. మెడికల్ ఏజెన్సీలు, మెడికల్ షాపుల పనితీరును పర్యవేక్షించేందుకు ఇతర ప్రభుత్వ శాఖలకు ఎటువంటి అధికారం లేకపోవడంతో డ్రగ్ ఇన్స్‌పెక్టర్ అంతా తానే అన్న చందంగా వ్యవహరిస్తున్నారు.


డ్రగ్ ఇన్స్‌పెక్టర్ ఎప్పుడు కూడా తన కార్యాలయంలో అందుబాటులో వుండడు. క్యాంపుల పేరుతో తిరుగుతూ మామూళ్లు వసూలు చేసుకొనే పనిలో బిజీగా వుంటారు. కేవలం కార్యాలయంలో ఒక గుమస్తా, టైపిస్టు, అటెండర్ మాత్రమే దర్శనమిస్తుంటారు. ఈ కార్యాలయం వుద్యోగులకు చాప కింద నీరులా లంచాలు అందుతుండడంతో ఈ విషయాన్ని బయటకు పొనీయకుండా అన్ని జాగ్రత్తలు తీసుకొంటారు.

కొరవ 14వ పేజీలో

సినిమా సమీక్ష
అల్లూరు రహీం

నవ్యతలేని నవవసంతం

తెలుగు సినిమా ప్రేక్షకులు మారిపోయారు. గతంలో మూడున్నర గంటల పాటు సినిమాను చూసినవాళ్లు బాగుంటేనే రెండున్నర గంటల పాటు హాల్‌లో కూర్చొంటున్నారు. లేకుంటే లేచి వచ్చేస్తున్నారు. ప్రేక్షకులను హాల్లో కూర్చోపెట్టాలంటే సినిమాలో నవరసాలుండాలి. వీటికి తోడు స్క్రీన్‌ప్లే కాస్త వేగంగా నడపాలి. మెగా సూపర్ గుడ్ ఫిలింస్ పతాకంపై ఆర్.బి.చౌదరి సమర్పించిన 'నవవసంతం' చిత్రంలో పాటలు, సంగీతం, మాటలు బ్రహ్మాండంగా కుదిరాయి. కానీ కథాగమనం నత్త నడకన నడవడం, త్యాగాలు తాలూకు మోతాదు కాస్త ఎక్కువవడంతో ప్రేక్షకులను అంతగా అలరించడం లేదు. కథాగమనంలో మాతృక 'వున్నై దేశం'లోని తమిళ వాసనలు పోగొట్టడంలో కథకుడు, దర్శకత్వం కూడా వహించిన కె.షాజహాన్ చేయాల్సినంత ఎక్సర్‌సైజ్ చేయలేదనిపిస్తుంది. ఈ చిత్రంలో ఏకంగా ఎనిమిది పాటలున్నాయి. చాలా రోజుల తర్వాత మనపాటల రచయితలు వీటికి మంచి సాహిత్యం అందించారు. మెలోడి కింగ్ ఎస్.ఎ.రాజకుమార్ ప్రత్యేక శ్రద్ధతో మనసును రంజింపజేసే సంగీతమందించాడు. వున్నమి వెన్నెల్లో, తకధిమి తయ్యా చరణాలతో మొదలయ్యే పాటలు చాలా బాగున్నాయి. పాటనీ ప్రాణమని పాటలో 'రాజా' చిత్రంలోని హిట్ పాట మ్యూజిక్ కంపోజింగ్ మళ్లీ వినిపిస్తుంది. సెల్లూరీయుడు, మాటల రచయిత రాజేంద్రకుమార్ మనసుపెట్టి వ్రాసిన మాటల్లో – జీవితంలో గెలవాలంటే ప్రేమించాలి, అనుకున్నది సాధించింది ప్రేమించిన వాళ్లే, ఎవరూ మంచిగా వుండాలనుకోవడం లేదు, సంతోషం మనసులోంచి పుట్టేది, కోట కూలిపోవచ్చు కానీ గుడి కూలిపోకూడదు బాగున్నాయి. సునీల్ కోసం ఆయన వ్రాసిన కామెడీ ట్రాక్ కూడా ప్రేక్షకులను అలరిస్తుంది. మామూలుగా సాగిపోయే కథలో సర్వేష్ కెమెరా పనితనానికి మచ్చుతునకగా మేఘాలు రెండు ముద్దాడే సన్నివేశం చెప్పుకోవాల్సిందే. టైటిల్ చూసి ఇది ప్రేమకథా చిత్రమని తలచి హాల్‌లోనికి వచ్చిన ప్రేక్షకులకు స్నేహితుల కోసం సర్వస్వాన్ని త్యాగం చేసి, వారి జీవితాల్లో 'నవవసంతం' నింపిన ఓ మంచి స్నేహితుడు కథ తెరపై కనపడడం చూసి వున్నారు మంటారు.




'నవవసంతం' చిత్రంలో ప్రియమణి, తరుణ్.

ఇక చిత్రకథలోనికి వెళ్తే పార్వతి (సుధ) తన సోదరుడు ప్రసాద్ (ఆహుతి ప్రసాద్)కు ఆస్తి మొత్తం వ్రాసిస్తుంది. ఆమె ఒకే ఒక కోరిక తమ్ముణ్ని కోరుతుంది. తన కుమారుడు గణేష్ (తరుణ్)కు ప్రసాద్ కుమార్తె అంజలి (ప్రియమణి)ని ఇచ్చి పెళ్లి చేయమంటుంది. అక్క ఇచ్చిన దమ్ముతో ప్రసాద్ వ్యాపారం ప్రారంభించి హైదరాబాద్‌లో స్థిరపడి, బాగా గడిస్తాడు. వయసొచ్చాక మామయ్య ఇంటికి వెళ్లిన గణేష్‌కు అతని అసలు రంగు తెలుస్తుంది. చేతిలో చిల్లిగవ్వలేని అతను స్నేహితులైన ప్రసాద్ (ఆకాష్), రాజా (రోహిత్), విజయ్ (సునీల్) రూమ్‌కు చేరుతాడు. ప్రసాద్ కలెక్టర్, రాజా మంచి గాయకుడు, విజయ్ మంచి మిమిక్రీ ఆర్టిస్ట్ కావాలని శ్రమపడుతుంటారు. కానీ ఆర్థిక పరిస్థితులు, అదృష్టం వారితో దోబూచులాడుతుంటాయి. ఈ దశలో గణేష్ స్నేహితుల కోసం త్యాగానికి పూనుకొంటాడు. తన మెళ్లో బంగారు చైన్ అమ్మి మొదట స్నేహితుల అవసరాలు తీర్చి అతను చిన్నాచితకా పనులు చేసి ఒక మెస్ పెట్టేస్థాయికి ఎదుగుతాడు. అతని స్నేహితులు ఇక్కడ పనిచేస్తూనే గణేష్ సహకారంతో తాము అనుకొన్న లక్ష్యాన్ని సాధిస్తారు. ఇది తెలుసుకొని స్వగ్రామం నుంచి వారి తల్లిదండ్రులు వస్తారు. నిందించిన విడ్డలను అక్కున చేర్చుకొని మురిసిపోతారు. వీరి అభినందన సభలో తమ జీవితాల్లో నవవసంతానికి స్నేహితుడే కారణమని ముగ్గురు మిత్రులు చెప్పి, అతని మనసులో గుడి కట్టుకొన్న మామయ్య కూతురు అంజలిని ఒకటి చేయడంతో చిత్రం ముగుస్తుంది.

చేతులారా చేసుకొన్న చేష్టలతో గత కొన్నేళ్లుగా చిత్రంలేని తరుణ్ ఈ చిత్రంలో గణేష్ పాత్ర ద్వారా బాగానే మెప్పించాడు. రొటీన్ లెస్తీ క్యారక్టర్లలో

కొరవ 14వ పేజీలో



మిత్రుడే కాని... లింకులు లేవు

అసిస్టెంట్ డైరెక్టర్‌గా సినీ పరిశ్రమలో ప్రవేశించి సావరియా చిత్రంలో హీరోయిన్‌గా మారిన ముద్దుగుమ్మ సోనమ్ కపూర్, హీరో అనిల్ కపూర్ కుమార్తె. సూపర్ డూపర్ హిట్ చిత్రం 'బ్లాక్'కు సహాయ దర్శకురాలిగా పనిచేసింది. ఈ సినిమాలో ఆమె పనితీరు నచ్చడంతో దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ, హీరోయిన్‌ను చేసాడు. దీపావళి పండుగ రోజు విడుదలైన సావరియా విడుదల ముందే సోనమ్ అందర్ని ఆకర్షించింది. ఆమెను జూహీచావ్లాతో పోలుస్తున్నారు.

ఈ విషయమై సోనమ్ మాట్లాడుతూ జూహీ స్థాయికి నేను ఎదుగుతానో, లేదో తెలియదు కానీ ఆమెతో పోలిక మాత్రం గొప్పగా భావిస్తానంది. గతంలో నటనలో ఏమాత్రం అనుభవం లేకపోయినా గురువు భన్సాలీ తన నుంచి చక్కని నటనను రాబట్టాడనీ, ఆ క్రెడిట్ అంతా ఆయనదేనంటోంది. సావరియాలో హీరో రణబీర్ తనకు మొదట్నించీ మంచి మిత్రుడనీ, ఈ విధంగా చెబుతున్నానని అతడితో లింకులు పెట్టవద్దంటుంది.

తిరగడం తప్ప కాదు!

మల్లికా శెరావత్ పేరు వింటేనే యువకుల హృదయ స్పందనలో వేగం పెరుగుతుంది. ఆమె తొలి సినిమాలోనే తడిసిన బికినీలో దర్శనమిచ్చింది. ఇది చాలదన్నట్లు 'ఖ్వాహిష్' చిత్రంలో ఒకటి కాదు రెండు కాదు ఏకంగా హీరోకు 17 ముద్దులిచ్చింది. నిరంతరం వార్తల్లో వుంటుంది. ఈమె ఎప్పుడు ఎవరితో జత కలుస్తుందో తెలీదు. ఒకరోజు నిర్మాత... మరో రోజు దర్శకుడు, ఇంకో రోజు వ్యాపార వేత్తలతో కలసి కనపడుతుంది. ఇదే విషయాన్ని ఇటీవల హైదరాబాద్ వచ్చిన మల్లికను అడిగితే ఇటువంటి స్నేహాల్ని తప్పుపట్ట కూడదు. సినిమా వాళ్లు అన్నాక అన్ని వర్గాలతో కలసి మెలసి వుండాలంటోంది. ప్రస్తుతం మల్లికా ప్రముఖ మొబైల్ కంపెనీ అధినేతతో స్నేహంగా వుంటోంది. ఇటీవలే ఆమె తన కొత్త మిత్రుడితో కలసి విదేశీయానం చేసినట్లు బాలీవుడ్‌లో కోడై కూస్తుంది.



ఆమెకిద్దరు...

బాలీవుడ్‌లో కొంటెకళ్ల చిన్నది కరీనాకపూర్ ఇద్దరు హీరోలతో ప్రేమ కలాపాలు సాగించడంపై పెద్ద చర్చ జరుగుతుంది. కరీనా తొలుత షాహిద్‌తో కలసి తిరిగింది. వీరిద్దరి దొంగ ముద్దుల వ్యవహారం సెల్‌ఫోన్లు వున్న వారందరికీ తెలుసు. ఈ దశలోనే కరీనా అదృష్టానికో, షాహిద్ దురదృష్టానికో తెలియదు గానీ.... కరీనా, సైఫ్‌అలీఖాన్ సరసన 'ఓంకార్' చిత్రంలో నటించింది. షూటింగ్ స్పాట్‌లో ఏమి జరిగిందో... ఏమో; కరీనా, సైఫ్‌అలీఖాన్‌తో కలసి పార్టీల్లో కనపడడం మొదలు పెట్టింది. ఈ దశలోనే షాహిద్‌తో కలసి కరీనా 'జబ్ వుయ్ మీట్'లో నటించింది. ఓ 'ముద్దు' సన్నివేశంలో పాత పరిస్థితులనే మళ్లీ గుర్తుకు తెచ్చారు. ఇప్పటికే పిల్లలున్న సైఫ్ అలీఖాన్ కెరీర్ చాలా బాగుంది. ఆర్థికంగా కూడా అతను మంచి స్థితిలో వున్నాడు. కరీనా తల్లి బబిత వీరి బంధాన్ని అడ్డుకోవడం లేదు. సైఫ్ కూడా కరీనాతో సెకండ్ ఇన్నింగ్ కొనసాగించను ఇష్టపడుతున్నాడు. ఒకప్రక్క బిపాస, దియామీర్జాలు సైఫ్‌తో సై అంటున్నా సైఫ్ మాత్రం కరీనానే కావాలంటున్నాడు. మొత్తం మీద తన కలల రాకుమారుడని కితాబిచ్చిన కరీనా, షాహిద్‌కు చెయ్యందిస్తుందో.... సైఫ్‌తో కళ్యాణమంటుందో ఆమెకే ఎరుక!



అందమంతా చీరలోనే!

'ఐథింక్ ఐయామ్ 24' షూటింగ్‌లో డైలాగులు వల్లిస్తూ అందాల భామ నేహాధూపియా అకస్మాత్తుగా కళ్లు తిరిగి పడిపోయింది. మళ్లీ కొద్ది రోజులకే ఈ సినిమా సెట్స్ మీద కాలు జారి పడింది. ఫలితం చేతికి గాయం. మొదట్లో స్విమ్ సూట్లు, బికినీలతో యువత మతులు పోగొట్టిన ఈ సుందరాంగి ప్రస్తుతం అర్థవంతమైన పాత్రలకే మొగ్గు చూపుతోంది. కెరీర్ ప్రారంభంలో గ్లామర్ పాత్రలు చేయకూడదని కొత్త తారలకు ఆమె పాఠాలు చెబుతోంది. మొదటి సినిమాల్లో చీరల్లో మాత్రమే కనిపించండి. రెండో సినిమాలో సల్వార్ కమీజులు వేసుకోవచ్చు. కెరీర్ చివరిలో మాత్రమే గ్లామర్ డ్రస్సులు వేసుకోమంటుంది. ఇదేమంటే అనుభవం నేర్పిన పాఠమంటుంది. గుర్తింపు వచ్చాక సీనియర్ హీరోయిన్లు ఇటువంటి డైలాగులు వల్లిస్తారని యువ హీరోయిన్లు సణుగుతున్నారు. నేహా ధూపియా మాత్రం తాను సినీ జీవితంలో ఎదుర్కొన్న కష్టనష్టాలతోనే ఈ మంచి మాటలు చెబుతున్నానంటుంది.

మనసు ప్రశాంతం

నయనతార తమిళ చిత్రాల్లో నటించినన్ని రోజులు ఆమెకు, హీరో శింబుకు మధ్య నడచిన ప్రేమ గూర్చి ఎన్నో కథలు వినిపించేవి. వీరిద్దరి స్నేహం చెడడంతో తెలుగు చిత్రాల్లోనే నయన కనపడుతుంది. ఈ విషయమై మాట్లాడుతూ ఇప్పుడు కాస్త ప్రశాంతంగా వున్నాను. తమిళ పరిశ్రమలో వున్నన్ని రోజులు వున్నదానికి లేని దానికి గాసిప్పులు. నా సొంత విషయాల గూర్చి అందరూ ఆరా తీసే వాళ్లు. దీంతో నాకు ఎంతో విసుగొచ్చేది. ఓసారి పబ్లిక్ ఫిగర్ అయ్యాక మన చేతుల్లో ఏముంది? అందుకే నేను ఈ మధ్య హరిహరన్ గజళ్లు వినడం ప్రారంభించాను. ఇవి వింటుంటే మనసు ప్రశాంతంగా వుంటుంది. ఏవేవో చెప్పి చివరికి ఏదో చక్కటి విషయంతో ముడిపెడతారని చెప్పుకొచ్చింది. ఈ రకమైన వాటిని వినాలంటే చాలా ఉత్సుకతగా వుంటుందంది. ఎవరి పిచ్చి వారికానందం.



దేవతలు కొలువై వుండే మాసం కార్తీక మాసం!

కార్తీకమాసం అన్ని మాసాల్లోకెల్లా విశిష్టమైనది. కర్మ సాక్షియైన సూర్య భగవానుడు తులరాశిలో వున్న ఈ కార్తీక మాసంలో కార్తీక దీపాలు వెలిగిస్తే జ్ఞాన వెలుగులు విస్తరింపజేసినట్లనని పురాణాలు పేర్కొంటున్నాయి. పూజలు, వ్రతాలు, దానధర్మాలు, ఉపవాసాలు, పురాణ శ్రవణం, నదీస్నానాలు చేసినట్లయితే భక్తి, ముక్తి కలుగుతుందనేది భక్తుల నమ్మకం. కార్తీక పురాణం, స్కంద పురాణాలు కార్తీకమాసం యొక్క వైశిష్ట్యాన్ని చెబుతున్నాయి. వన భోజనాలు ఈ మాసంలో చేస్తుంటారు. వేడిమి, చల్లని వాతావరణం మిళితమై వుండే మాసం కార్తీకమాసం. ఈ మాసంలో వచ్చే నాలుగు సోమవారాలకు ఎంతో విశిష్టత వుంది. కార్తీక పౌర్ణమి, శనిత్రయోదశి, మాస శివరాత్రి, ఈ కార్తీకమాసంలోనే వస్తాయి. పిండార బోసినట్లు వెన్నెల పౌర్ణమి రోజుల్లో వుంటుంది. దేవతలకు ఎంతో ప్రీతికరమైన ఈమాసంలో ముప్పై ముగ్గురు దేవతలు ఒకేచోట కొలువై వుంటారని ప్రతీతి. దీపం జ్ఞానానికి సంకేతం కాబట్టి కార్తీక మాసంలో భక్తులు నూనె దీపాలు వెలిగిస్తారు. దేవాలయాల్లో ఆకాశ దీపాలు పెడుతుంటారు. శివునికి, విష్ణువుకి అత్యంత ప్రీతికరమైన ఈ కార్తీకమాసంలో శివాలయాల్లో రుద్రాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. కుండల్లో నూనె దీపాలు వెలిగించి ఆలయ ప్రాంగణంలో తాడుతో దీపాలను వేలాడ దీస్తుంటారు. వీటినే ఆకాశ దీపాలు అంటారు. ఉసిరి చెట్టుకింద, తులసి చెట్టు వద్ద దీపాలను కార్తీకమాసంలో వెలిగించినట్లయితే పాపాలు తొలగి, కోర్కెలు నెరవేరుతాయని, అభీష్టసిద్ధి కలుగుతుందని పురాణాలు చెబుతున్నాయి. కుటుంబ సమేతంగా వన భోజనాలు, నదుల్లో స్నానాలు ఆచరించి సాయంత్రం దీపాలను వదిలినట్లయితే పుణ్యపదమనేది భక్తుల విశ్వాసం. ఆరని కుమా ఈ దీపం కార్తీకదీపం అంటూ.... మహిళలు దీపాలను వెలిగించి ఆలయాల్లో దర్శనానికి రావడంతో నగరంలోని శివాలయాలు కిటకిటలాడుతున్నాయి. కార్తీక మాసాన్ని పురస్కరించుకొని నియమ, నిష్ఠలతో ఉదయం, సాయంత్రం పూజలకు మహిళలు తరలి వెళ్తున్నారు.



కార్తీక మాస పూజల్లో మహిళలు.

ఆయుర్వేదంతో వ్యాధులు మటుమాయం

ప్రాచీనకాలం నుంచి ఆయుర్వేద వైద్యానికి ఎంతో ప్రాముఖ్యత వుంది. దీర్ఘకాలిక రోగాలు, అన్ని రకాల జబ్బులకు ఆయుర్వేద వైద్యంలో చికిత్స వుంది. మన దేశానికి సంబంధించిన ఆయుర్వేదం, ముఖ్యంగా పంచకర్మ చికిత్సకు అమెరికా, ఇంగ్లాండ్, జర్మనీ వంటి దేశాల్లోనూ ప్రాశస్త్యం వుంది. కేరళలో ఈ వైద్య విధానం బాగా అభివృద్ధి చెందింది. కేరళీయ పంచకర్మ చికిత్సకు మంచి పేరు ప్రఖ్యాతులు వున్నాయి. అలాంటి పంచకర్మ చికిత్సతో అన్నిరకాల వ్యాధులను ఆయుర్వేద వైద్యం ద్వారా నయం చేస్తున్నారు వేదాయపాళెం కేశవుల నగర్‌లోని ఆదిత్య ఆయుర్వేద అండ్ యోగా వైద్యశాల నిర్వాహకులు డా॥ ఎ.జగదీశ్వరి. ఆంగ్ల విధానంలో ఎక్కువ పరీక్షలు చేయించుకోవాల్సిరావడం, శస్త్ర చికిత్సలంటే వున్న భయం తదితర కారణాలు, మందుల ఖర్చును భరించలేక

కొరవ 14వ పేజీలో



సంప్రదాయ చికిత్స ఉత్తమం.

హోట్ ఎన్ స్పైసీలో నోరూరించే ఫాస్ట్‌ఫుడ్స్!

కొత్త వంటకాలు, విభిన్న రుచులను చవిచూసేందుకు సింహపురీయులు ఎప్పుడూ ముందుంటారు. ఏ ప్రాంతానికి చెందిన ఆహారపదార్థాలనైనా తినేందుకు లొట్టలేస్తుంటారు. నెల్లూరీయులకు మాములు టిఫిన్ల స్థానంలో పిజ్జాలు, చాట్‌లను రుచికరంగా అందిస్తూ కస్టమర్ల అభిమానం చూరగొంది హాట్ ఎన్ స్పైసీ. మినీ బైపాస్‌రోడ్డు పిటిజి పెట్రోల్ బంక్ ఎదురుగా ఏర్పాటు చేసిన ఈ ఫుడ్‌జోన్‌లో వెజిటేరియన్, నాన్ వెజిటరియన్ పిజాలు, బర్గర్‌లు, కూల్‌కేక్స్, సాండ్‌విచ్, బర్త్‌డే కేక్స్, పాస్టీస్ అందుబాటులో ఉన్నాయి. సమోసా, కట్‌లెట్, ఆలు టిక్కా ,పన్నీర్‌పఫ్, వెజ్‌చీజ్ పఫ్, మష్రూమ్ పఫ్, ఎగ్ పఫ్, చికెన్ పఫ్, చికెన్ చీజ్ పఫ్‌లు రుచికరంగా ఉంటుండడంతో సాయంత్రం అయితే చాలు హాట్ ఎన్ స్పైసీ కస్టమర్లతో కిటకిటలాడుతుంది. పిజా సెంటర్లలో దొరికే పిజాలకు భిన్నంగా వెజిటేరియన్ ఐటమ్స్‌లో వెజ్‌పిజా, స్పైసీ పన్నీర్, స్పైసీ ఇండియన్, వెజ్ లవర్స్ పిజా, వెజ్ బర్గర్, వెజ్ హాట్ డాగ్ దొరుకుతున్నాయి. అలాగే నాన్ వెజ్ ఐటమ్స్‌కు సంబంధించి హవాయి చికెన్ పిజా, చికెన్ మెగా సుప్రీమ్ పిజా, చికెన్ చెట్టినాడు పిజా, చికెన్ బర్గర్, చికెన్ హాట్ డాగ్స్, వేడివేడిగా సిద్ధంగా ఉన్నాయి. చాట్ ఐటమ్స్‌లో పావ్ బాజీ, చీజ్ పావ్ బాజీ, పన్నీర్ పావ్ బాజీ, కచోరి, బేల్‌పూరి, పానీపూరి, కట్‌లెట్, ఆలూపూరి, చనామసాలా, థాయ్‌పూరి ఘుమఘుమలాడుతున్నాయి.



ఎంత రుచో..!

హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములు



జిల్లాలో రైతులు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వారికి ఓదార్పునిచ్చేందుకు తెలుగుదేశం పార్టీ అధినాయకులు నాపై నమ్మకముంచి తెలుగుదేశం పార్టీలో రైతు విభాగానికి కీలకమైన జిల్లా ప్రధాన కార్యదర్శి బాధ్యతలు నాకు అప్పగించినందుకు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాజీ మంత్రి శ్రీ మాదాల జానకిరామ్ మాజీ ఎమ్మెల్యే శ్రీ కంభం విజయరామిరెడ్డి అత్మకూరు తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి శ్రీ వై.టి. నాయుడు గార్లకు మరియు తెలుగు దేశం పార్టీ నాయకులకు సర్వదా కృతజ్ఞతలు తెలుపుతున్నాను.



కామేపల్లి వెంకటరత్నంనాయుడు

నరికుంటపాడు, వ్యవసాయ సహకార సమితి సంఘం అధ్యక్షుడు, జిల్లా తెలుగు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి

రాజకీయం సంక్షుభితం

మొదటి పేజీ కొరవ

తరహాలో వలకరించుకొంటున్నారని విజయవాడలోని అందరికీ తెలుసు. అయితే ఒక్కసారిగా దేవినేని నెహ్రూ వందకోట్ల ఆస్తి పరుడిగా ఎదగడం వంగవీటి వర్గంలో భయాందోళనలు కల్గించాయి. ఆయన ఆర్థికంగా అంత బలవంతుడైతే తమను నల్లులను నలిపినట్లు నలిపి పారేస్తాడని భయపడిపోయారు వారంతా. తన కులం నుంచి వచ్చిన ఒత్తిడిని తట్టుకోలేక రాజీనామా అస్త్రం ప్రయోగించాడు రాధాకృష్ణ. మొదట మొదట ముఖ్యమంత్రి దీన్ని పెద్దగా పట్టించుకోలేదు. తన స్థాయి అవసరం లేదని, తనకుమారుడు వైఎస్ జగన్‌ను రంగంలోకి దింపాడు. జగన్, రాధాకృష్ణల మధ్య దగ్గరి సంబంధాలున్నాయి. ఆ చనువుతో జగన్, రాధాకృష్ణకు ఫోన్‌చేసి, సర్దుకోమని సూచించాడట. తనమాట కాదనడనే ధైర్యం ఆయనది. కానీ, తన రాజకీయ అస్థిత్వమే ప్రమాదంలో పడడం, తన కులం వారంతా తనను దొంగవలె చూడడం, తన తండ్రి హంతకుడిగా తాము అనుమానించే వ్యక్తితో రాజీపడిపోయాడన్న నిందపైన పడేటట్లు కన్పించడంతో రాధాకృష్ణ మొండి పట్టుపట్టాడు. నెహ్రూకు కేటాయించిన భూమిని వెనక్కు తీసుకోవాలని ముఖ్యమంత్రికి అల్టిమేటం ఇచ్చాడు.

తన ప్రాపకంలో పెరిగిన చిన్న పిల్లవాడు తనకు హెచ్చరికలు చేసే రీతిలో మాట్లాడడంతో ముఖ్యమంత్రికి పిచ్చికోపం వచ్చింది. జరిగిందేదో జరిగింది, ఇష్టం ఉంటే పార్టీలో ఉండు, లేదంటే వెళ్లిపో అని కఠినంగా చెప్పాడట, అయితే ఇటువంటి పరిస్థితులలో వంగవీటి రాధాకృష్ణ నిష్క్రమణ జరిగితే, అది కోస్తా జిల్లాలల మొత్తం మీద కాపుకులాన్ని కాంగ్రెస్‌కు దూరం చేసే ప్రమాదం వుందని పసిగట్టిన కెవిపి రామచంద్రరావు, తన స్థాయిలో రాజీ ప్రయత్నాలు మొదలు పెట్టాడు. నెహ్రూకు ఇచ్చిన స్థాయిలోనే నీకు కూడా ఎక్కడో ఒకచోట భూమి ఇస్తామని చెప్పాడట కెవిపి. దానితో రాధాకృష్ణ కొంత మెత్తబడినట్లు కన్పడ్డాడు. అయితే, కోస్తా ప్రాంతంలో, మరీ ముఖ్యంగా విజయవాడలో మాత్రం అతడి మీద భరించలేని స్థాయిలో ఒత్తిడి వస్తున్నది. తెలుగుదేశంలోకి వచ్చే యమనే పిలుపులు కూడా వస్తున్నాయట. టిడిపి ఎమ్మెల్యే చెంగల వెంకట్రావు, రాధాకృష్ణ మంచి స్నేహితులని చెప్తారు.

అయితే ముఖ్యమంత్రి మాత్రం ఈ పరిణామాలను పట్టించుకోవడం లేదు. దేవినేని నెహ్రూ అవసరం నాకు చాలా ఉంది; కృష్ణా, గుంటూరు జిల్లాలలో రేపటి ఎన్నికలలో కమ్మ కులస్తులందరూ ఏకోన్ముఖంగా టిడిపికి జారిపోకుండా చూసే బాధ్యత నెహ్రూకు అప్పజెప్పబోతున్నాను. రాధాకృష్ణ అలిగినా, రాజీనామా చేసినా నాకొచ్చే నష్టం ఏమి లేదు; చెప్పినమాట విని సర్దుకుపోతే పర్వాలేదు; మొండి పట్టు పడితేమాత్రం రాధాకృష్ణను వదలుకోవడానికి సిద్ధం అని చెప్పున్నాడు ముఖ్యమంత్రి.

మొత్తం మీద ఈ వ్యవహారం రేపటి ఎన్నికలలో కాపుకులం మీద తీవ్ర ప్రభావం చూపించే సూచనలు వ్యక్తమవుతున్నాయి. స్థానీయ రంగా అనుచరులు కాంగ్రెస్‌కు దూరమయ్యే ప్రమాదం కన్పిస్తున్నది. ఆ నష్టాన్ని దేవినేని నెహ్రూ ఎంతవరకు పూడ్చగలడు అన్నది వేచి చూడాలి.

కార్పొరేషన్‌ల కానుక

మొదటి పేజీ కొరవ

అది ముఖ్యమంత్రికి ఎంతమాత్రం ఇష్టం లేదు. సీనియర్ల నుంచి పేర్లు తీసుకోవడం మొదలు పెడితే, ఒంటి గుదారం సామెత మాదిరి , అన్ని పదవులు వారే స్వంతం చేసుకునే ప్రమాదం ఉందని ఆయన భయపడుతున్నాడు. ఢిల్లీకి వెళ్లి, సంబంధితులకు నచ్చచెప్పి, గతంలో వలె ఇప్పుడు కూడా తన ఇష్టప్రకారమే అన్ని పదవులూ నింపాలన్నది ఆయన అభిలాష.

ద్వంద్వ నీతి

7వ పేజీ కొరవ

బాధితులకు అందజేసే బియ్యం, కిరోసిన్ పంపిణీలో అవకతవకలకు పాల్పడడంతో విషయం తెలుసుకొన్న కలెక్టర్, డీలర్‌పై చర్యలు చేపట్టారు. రేషన్‌షాపు డీలర్ రాఘవన్‌ను సస్పెండ్ చేయడంతో పాటు అరెస్టుకు ఆదేశాలు జారీచేశారు. ఆపదలో వున్న ప్రజలను ఆదుకోవడంలోనూ దయలేకుండా ఇంత నీచానికి పాల్పడిన వారికి వేసిన శిక్షతో డీలర్లకు జ్ఞానోదమైతే మంచిది.

నరకలోక లోగిళ్లు

5వ పేజీ కొరవ

వెళ్లాల్సిన వాహనాలు కొండాయపాళెం మీదుగా జాతీయ రహదారిని ఎక్కుతున్నాయి. అయిదు కిలోమీటర్ల దూరం పెరిగినా కూడా లెక్క చేయకుండా బస్సులు కొండాయపాళెం నుంచే వెళ్లాల్సి వస్తుంది. దీని మూలంగా నెల్లూరు నుంచి కావలి వెళ్లను గంటన్నర నుంచి రెండు గంటలు పడుతుంది.

నగరంలో అయ్యప్పగుడి నుంచి గాంధీబొమ్మ వరకు రోడ్డు బాగోలేదు. దీని మూలంగా నగర ట్రాఫిక్ నత్త నడకన నడుస్తుంది. ఇటీవల మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నగరంలో ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ ఐలాండ్స్ నిర్మాణం చేపట్టారు. ఇప్పటికే ఆక్రమణలతో ఇరుకుగా వున్న రోడ్డు ట్రాఫిక్ ఐలాండ్స్ నిర్మాణం కారణంగా మరింత బిగుసుకు పోయాయి. నెహ్రూబొమ్మ, అంబేద్కర్ విగ్రహం, గాంధీబొమ్మ, ఎసి. సెంటర్‌లో ట్రాఫిక్ ఐలాండ్స్ రోడ్డును ఆక్రమించి నిర్మించారు. ముఖ్యంగా నెహ్రూబొమ్మ, అంబేద్కర్ విగ్రహం కూడళ్లలో ఏమరపాటుగా వాహనం నడిపితే ప్రమాదానికి గురికాక తప్పదు.

రెండు కోట్ల రూపాయలతో ట్రాఫిక్ ఐలాండ్స్ నిర్మాణం చేపడుతున్నారు. రోడ్లను విస్తరించకుండా ట్రాఫిక్ ఐలాండ్స్ నిర్మించడంపై నగర ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు తమ జేబులు నింపుకొనేందుకే ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లకు తాత్కాలిక మరమ్మత్తులు చేపడుతున్నా అవి కూడా నామ మాత్రంగానే వున్నాయి.

జీతంలేని ఎమ్మెటిసిలు

7వ పేజీ కొరవ

అందక పోవడంతో ఎంపిటిసిలు పడుతున్న అవస్థలను చూసిన ఆయా గ్రామాల ప్రజలు వారికే దిక్కులేనప్పుడు సమస్యల పరిష్కారానికి ఏమి పూనుకొంటారని సందేహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా పరిస్థితిని గమనించి ఎంపిటిసిలకు గౌరవ వేతనం ప్రతినెలా అందేలా చర్యలు చేపట్టాల్సి వుంది.

'ధరా' ఘాతం

9వ పేజీ కొరవ

రైసు మిల్లర్ల అసోసియేషన్ నడుపుతున్న బియ్యం అంగడిలో నాసిరకం, కల్తీ బియ్యాన్ని అమ్ముతూ జనాన్ని దోచుకొంటున్నారు.

నిత్యావసరాల ధరలన్నీ పెరిగిపోయి జనం అల్లాడిపోతుంటే బ్లాక్ మార్కెటీర్లపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్స్ శాఖ దాడులు చేయడం లేదు. దినకూలీలు, అత్తెసరు జీతాలతో బతికే జనాలు పెరిగిన ధరలతో బిక్కచచ్చిపోతున్నారు.

ప్రక్షాళన

9వ పేజీ కొరవ

న్నారు. మావోయిస్టుల కదలిక వుండే ప్రాంతంగా పేరుబడ్డ సీతారాంపురం స్టేషన్‌కు ఎస్సీ వెళ్లి వచ్చి అక్కడ అదనపు బలగాల ఏర్పాటు నిర్ణయం తీసుకొన్నారు. ప్రచారానికి దూరంగా పనిచేయని, అవినీతికి పాల్పడే సిబ్బందిపై నిశ్శబ్దంగా చర్యలు తీసుకొంటుండడంతో ఎస్సీ ఎప్పుడు ఎవరి మీద వేటు వేస్తారన్న భయం పోలీసులను వెన్నాడుతుంది.

వ్యాధులు మటుమాయం

13వ పేజీ కొరవ

పోవడం వల్ల ఆయుర్వేద వైద్యానికి ఎక్కువ మంది మొగ్గు చూపుతున్నారని జగదీశ్వరి చెబుతున్నారు. వృద్ధాప్య లక్షణాలను దూరం చేసుకొనేందుకు, వ్యాధులను పూర్తిగా నయం చేసుకొనేందుకు, పంచకర్మ చికిత్స ఒక మంచి ప్రక్రియ. రాజుల కాలం నుంచి ఈ చికిత్సకు విశేష ప్రాధ్యాన్యముంది. శరీర సౌష్ఠవం కాపాడుకొనేందుకు ఈ పంచకర్మ చికిత్స ఎంతో దోహదపడుతుంది. ముఖ్యంగా శరీరంలో జీర్ణక్రియ తర్వాత వ్యర్థాల నుంచి తయారయ్యే విషపదార్థాలను టాక్సిన్లు అంటారు. ఈ టాక్సిన్‌ల వల్ల గ్యాస్ట్రిక్ ట్రబుల్, జాండిస్, అమీబియాస్, లివర్ సిరోసిస్, సొరియాసిస్, స్పాండిలైటిస్, అలర్జీ, ఆస్తమా, కీళ్ల నొప్పులు తదితర సమస్యలు ఉత్పన్న మవుతాయి. వీటికి కారణమైన టాక్సిన్లను శరీరం నుంచి బయటకు పంపే విధానమే పంచకర్మ. వమనకర్మ, విరేచన కర్మ, నశ్య కర్మ, అనువాసన వస్తి, నిరూహవస్తి పంచకర్మలు. పూర్వకర్మలైన స్నేహనం (ఆయిల్ మసాజ్), శ్వేదనం (స్టీమ్ బాత్) తర్వాత వంచకర్మ చికిత్స చేస్తారు. వమనకర్మ వల్ల ఆస్మా, సొరియాసిస్ లాంటి చర్మ వ్యాధులు, విరేచన క్రియ జీర్ణ వ్యవస్థకు సంబంధించిన వ్యాధులు, నశ్యకియ వలన మైగ్రేన్, వెంట్రుకలు రాలడం, అరికట్టవచ్చు. వీటితో పాటు ఎలక్ట్రిజి - పొడిక్కిజి, ధార చికిత్స, నవరక్కడి, ఉద్వర్తనం చికిత్సలు చేస్తారు. ఆయుర్వేద వైద్యం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగు పరచుకోవాలను కొనేవారు ఆదిత్య ఆయుర్వేద వైద్యశాలలో సంప్రదించవచ్చు.



నెహ్రూ జయంతి సందర్భంగా నెల్లూరు మద్రాస్ బస్టాండ్‌లోని ఆయన విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నేదురుమల్లి జనార్ధనరెడ్డి, పసల పెంచలయ్య, ఆనం జయకుమార్‌రెడ్డి, సుధాకర్, చాట్ల నరసింహారావు, యేసునాయుడు, ఉడతా వెంకట్రావ్ యాదవ్ కోటేశ్వరరెడ్డి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తదితరులు.

పుస్తక సమీక్ష

15వ పేజీ కొరవ

వాదకులకు ఉభయ భాషల్లోను, మంచి పాండిత్యముండాలి. రెండు భాషల్లోని జీవమూ, జాతీయమూ (IDOM) లెస్సగా ఒంట బట్టాలి. ఇది లేనందు వల్ల ఆంగ్లానువాదం అభాసైందని చెప్పడానికి విచారిస్తున్నాను. 'భ్రాంతి'కి ఇంగ్లీషులో సమానార్థకం Imagination కాదు. Illusion. మూలవిధేయంగా ఉండవలసిన అనువాదం, మూలానికి విరుద్ధంగా సాగిపోయింది. కొన్ని చోట్ల మూలంలో లేని భావాలు అనుచితంగా ప్రవేశించాయి.

వరద సాయం

4వ పేజీ కొరవ

దెబ్బతిన్న ఇళ్ల సర్వే కూడా ఇంకా పూర్తికాలేదు. పరిహారం పంపకం కొన్ని గ్రామాలలో మొదలే కాలేదు. బియ్యం, కిరోసిన్ మాత్రం వారు వీరు అని చూడకుండా తెల్లరేషన్ కార్డు ఉన్న వారందరికీ ఇచ్చేస్తున్నారు.

వరద సహాయంలో రాజకీయ ప్రమేయం, దోపిడి నెల్లూరు నగరంలో చాలా ఎక్కువగా కన్పిస్తున్నది. ఎమ్మెల్యేకు ముఖ్యులైన కొద్దిమంది కార్పొరేటర్లు అధికారులను తమ వశం చేసుకుని, ఇష్టా రాజ్యంగా పరిహారం పంపిణీ చేయిస్తున్నారు. సంక్రాంతి కళ్యాణ్, ఆనం జయకుమార్‌రెడ్డి, భానుశ్రీ, సందానిబాషా, బర్నాబాస్ సతీమణి షాలిని వంటి కాంగ్రెస్ కార్పొరేటర్లు ఉన్న ప్రాంతాలలో అధికారులు వారు వ్రాసి ఇచ్చిన జాబితా ప్రకారం డబ్బు పంపిణీ చేస్తున్నారు. ఇందులో సగం జనానికి చేరుతున్నది; కొరవ సగం కార్పొరేటర్ల జేబుల్లోకి వెళ్తున్నది, ముఖ్యమంత్రి స్వయంగా చూసి వెళ్లిన మన్సూర్‌నగర్ విషయంలోనూ ఇదే పరిస్థితి. ఆసిఫ్ బాషా అనే స్థానిక కాంగ్రెస్‌వాది చేతులమీదుగా 40లక్షల రూపాయలు పంపిణీ చేసినా, ఇంకా వెయ్యిమంది వరకు బాధితులు తమకు సహాయం అందలేదని గోల చేస్తున్నారు. 29వార్డులో బిజెపికి చెందిన మహిళా కార్పొరేటర్ మంద్ల కామాక్షి ఎమ్మెల్యే చేత సిఫార్సు చేయించుకుని, తాను ఇచ్చే జాబితా ప్రకారం పరిహారం పంపిణీకి అధికారులను ఒప్పించింది. తీరా ఆ లిస్టుచూస్తే ఆమె అత్త, ఆడబిడ్డలు, ఇతర బంధువులు, చివరకు తమ ఇంట్లో బాడుగకు ఉండే వారి పేర్లు ఉన్నాయి ఆ జాబితాలో. అది దోపిడి అని తెలిసినా ఎదురు చెప్పలేకపోయారు అధికారులు. పడారుపల్లి, సుందరయ్యనగర్ ప్రాంతాలలో సిపిఎం కార్పొరేటర్ షాహినా, చోటా నేతలు వరద సహాయాన్ని తమ జేబుల్లో వేసుకొన్నారు. వారి రౌడీయిజానికి భయపడిన బాధితులు మాకు న్యాయం చేయండి అని తాలూకాఫీసు చుట్టూ తిరుగుతున్నారు. సంతపేట, రంగనాయకులపేట, కపాటిపాళెం ప్రాంతాలలో కాంగ్రెస్ నేతల దోపిడీ యదేచ్ఛగా కొనసాగుతున్నది.

రాజకీయజోక్యం వల్ల నిజంగా వరదలు వచ్చిన ప్రాంతాలను వదలి నేతలు చెప్పిన చోట మాత్రమే సర్వే చేసినట్లు నటించి, పరిహారం ఇవ్వవలసి రావడం అధికారులకు కూడా కంటగింపుగానే ఉంది. కానీ వారేమి చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారు. ఈ అవకతవకలు, అక్రమాల వల్ల కాంగ్రెస్ పార్టీ చాలా నష్టపోతున్నది. అన్ని కోట్ల రూపాయల సహాయం చేసినందువల్ల పార్టీ పట్ల అభిమానం పెరగవలసింది పోయి, ద్వేషం కలిగే పరిస్థితి ఏర్పడడం ఎంత ప్రమాదకరమో నేతలు గ్రహించడం లేదు.

డ్రగ్‌ఇన్స్‌పెక్టర్

11వ పేజీ కొరవ


నెలవారి మామూళ్లతో పాటు దసరా పండుగ పేరుతో కూడా మామూళ్లు అందుతుంటాయి. నిబంధనలను పాటిస్తే వ్యాపారాలు సజావుగా సాగి లాభాలు రావన్న తలంపుతో డ్రగ్ ఇన్స్‌పెక్టర్ అడిగినంత నగదును ముట్ట చెబుతున్నారు మెడికల్ షాపు నిర్వాహకులు.

సినిమా సమీక్ష

11వ పేజీ కొరవ

ఆకాష్, రోహిత్ పర్వాలేదనిపించారు. సునీల్ ఈ చిత్రంలో ఇచ్చిన పెద్ద క్యారక్టర్‌కు న్యాయం చేకూర్చాడు. హీరోయిన్లు ప్రియమణి, అంకితలు పాటలకే పరిమితమయ్యారు.

విద్యుత్ బిల్లులతో సీతమతం



బిల్లులు చెల్లించలేకున్నాం

మా ఇంట్లో వుండేది రెండు బల్బులు, ఒక ఫ్యాన్. గతంలో 200 రూపాయలు బిల్లు వచ్చేది. ఇప్పుడు 400 రూపాయలు విద్యుత్ బిల్లు వస్తుంది. ప్రతినెల అధికంగా వచ్చే



బిల్లు చెల్లించలేక తీవ్ర ఇబ్బంది పడుతున్నాం. మీటర్ రీడింగ్ తీయడంలో పొరపాటా? లేక బిల్లు వేయడంలో లోపాలు జరుగుతున్నాయా అనేది అర్థం కావడం లేదు.

షేక్ షాహీనా, పొర్లుకట్ట, నెల్లూరు.

పూరిగుడిసెకు బిల్లు రూ.500

మాది పూరిగుడిసె. ఈ గుడిసెకు ప్రతినెల 500 రూపాయలకు తగ్గకుండా విద్యుత్ బిల్లు వస్తుంది. ఎందుకు ఇలా వస్తుందో అర్థం కావడం లేదు. గతంలో మీటర్ రీడింగ్



తీయడానికి వచ్చే వ్యక్తి ఇష్టమొచ్చినట్లు రీడింగ్ తీసేవాడు. చెల్లించిన బిల్లును ఇప్పుడు మళ్లీ చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారులు కల్పించుకొని న్యాయం చేయాలి.

షేక్ జమీలా, పొర్లుకట్ట, నెల్లూరు.

నెల్లూరు నగరంలో నివసిస్తున్న పలువురు పేద ప్రజలకు అధికంగా విద్యుత్ బిల్లులు వస్తున్నాయి. ఇంట్లో వెలిగించుకొనేది రెండు బల్బులైనా ఎక్కువగా ప్రతినెలా బిల్లులు వస్తుండడంతో ప్రజలు హడలి పోతున్నారు.

కూలీ, నాలీ చేసుకొని జీవించే వారికి విద్యుత్‌శాఖ ఇస్తున్న బిల్లులు చెల్లించడం కష్టతరంగా మారింది. ఎక్కువగా వస్తున్న విద్యుత్ బిల్లుల గురించి ఆ శాఖ అధికారులకు ఎన్ని సార్లు విన్నవించుకున్నా ఫలితం లేకుండా పోతుంది. బిల్లులు చెల్లించకుంటే విద్యుత్ సర్వీస్ ఎక్కడ తొలగిస్తారన్న భయంతో తప్పనిసరి పరిస్థితులలో ప్రజలు బిల్లులు చెల్లించక తప్పదం లేదు.

రెండు బల్బులున్న ఇంటికి 100 నుంచి 150 రూపాయలు బిల్లు గతంలో వచ్చేది. సర్వీస్ మీటర్ లోపం కారణంగా 300 నుంచి 400 వందల రూపాయల వరకూ ప్రస్తుతం విద్యుత్ బిల్లులు వస్తున్నాయి. ఎక్కువగా వచ్చిన బిల్లులు తీసుకెళ్లి ట్రాన్స్‌కో అధికారులకు చూపితే ముందు బిల్లులు చెల్లించండి తర్వాత పరిశీలిస్తాం అంటూ సమాధానం చెబుతూ దాటవేస్తున్నారని పలువురు 'జమీన్‌రైతు' విలేఖరులకు చెప్పారు. వారి మాటలను దిగువనిస్తున్నాం. చదవండి.

బిల్లులు ఎక్కువగా వస్తున్నాయి



గతంలో రెండు నెలలకోసారి 200 రూపాయలుగా విద్యుత్ బిల్లులు వచ్చేవి. ప్రస్తుతం నెలకు 300 నుంచి 400 రూపాయల వరకు బిల్లు వస్తుంది. కూలీ నాలీ చేసుకొని జీవించే మేము ఎక్కడ నుంచి ఈ మొత్తాన్ని తీసుకొచ్చి బిల్లులు చెల్లించాలి. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు. బిల్లు చెల్లించకుంటే కరెంట్ కట్ చేస్తామని లైన్‌మేన్ బెదిరిస్తుంటాడు.

షేక్ కాలీబీ, పొర్లుకట్ట, నెల్లూరు.

బిల్లులు సరిచేస్తున్నాం!



గతంలో రెండు నెలలకోసారి మీటర్ రీడింగ్ తీసే వ్యక్తి అక్రమాలకు పాల్పడిన కారణంగా అతన్ని తొలగించడం జరిగింది. గతంలో తీయకుండా వుండిన రీడింగ్ ఇప్పుడు తీసి ఆ విధంగా బిల్లు తయారుచేసి వినియోగదారులకు అందజేస్తున్నాం. లోపాలను సరిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

నాగేశ్వరరావు, ఎ.ఇ., వెస్ట్-2, విద్యుత్ సబ్‌స్టేషన్.

కబోది పూయించిన వెలుగుపూలు!



తన సోదరి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న జనార్దనరెడ్డి దంపతులు.

చూపులేమి-శాపం అనుకొంటే ఆ శాపాన్ని వరంగా మార్చుకొన్న వాడు మోపూరు పెంచల నరసింహం. సర్వేంద్రియాలలో నయనం ప్రధానమన్నది తోసిపుచ్చలేని నిజం; కానీ కైతలు అల్లడానికి భౌతిక నేత్రాలు తప్పనిసరి మాత్రం కాదు. కన్నులున్న కవులుకూడా తమ అంతర్నేత్రంతోనే దర్శిస్తారు. తాము దర్శించిన దృశ్యాన్ని కవిత్వ భాషలో ప్రదర్శిస్తారు.

మోపూరు పెంచల నరసింహం అంధుడు, అంధత్వం పుట్టుకతో వచ్చింది కాదు. మధ్యలో వచ్చిపడిన మిడిమేలం; దాని జబర్దస్తీకి జడిసిపోకుండా, దాన్ని పరిహసించడానికా అన్నట్లు, తిమిరంలో "వెలుగు పూలు" విరజిమ్ముతున్నాడు కవి పెంచల నరసింహం!

అసలు కవికి కబోదితనం ప్రతిరోధకం కాదు. అనడానికి చాలినన్ని సాక్ష్యాలున్నాయి. ఆంగ్ల కవి జాన్‌మిల్టన్ జాత్యంధుడు కాదు; ఆయన కూడా చూపు మధ్యలోనే పైపు దప్పింది. అయితే ఏం? ఆయన "PARADISE LOST, PARADISE REGAINED" అనే రెండు ఇతిహాసకావ్యాలు (EPIC POEMS) వ్రాసి మహాకవిగా వాసికెక్కాడు. "SAMSON AGNOSTAS" అనే దృశ్యకావ్యాన్ని కూడా వ్రాశాడు. తన అంధత్వం వస్తువుగా "MILTON ON HIS BLINDNESS" అనే పద్యమూ వ్రాశాడు. అంధుడు కదా ఎట్లా వ్రాయగలిగాడంటారా? ఆయన DICTATE చెయ్యడం – కూతుళ్లు వ్రాయడం – అదీ సంగతి. ఇట్లా అంటున్నానంటే – మిల్టన్ మహాకవికీ, పెంచల నరసింహానికి కవిత్వ పరంగా పోలికలు చూపుతున్నానని తాత్పర్యం కాదు. పోలిక అంధత్వం వరకే పరిమితమని సాకూతం.

పుస్తక సమీక్ష

"వెలుగుపూలు"
రచయిత
మోపూరు పెంచలనరసింహం
సమీక్షకుడు
అగ్నిమిత్ర
ప్రతులకు
25-2-488,
న్యూమిలటరీ కాలనీ, నెల్లూరు-4.

భగవంతుడి సృష్టిలో ఒక అద్భుతం (Miracle) ఉంది. ఒక ఇంద్రియం లోపం ఉన్నవాళ్లకు మిగిలిన ఇంద్రియాలు మిక్కుటమైన శక్తితో పనిజేస్తాయి; చూపు కోల్పోయిన వాళ్లకు రూపం దక్కకపోయినా, తక్కిన శ్రవణ, స్పర్శ, రసగంధాదులు ఇబ్బడికి ముబ్బడిగా ప్రతిస్పందిస్తాయి. ఈ అమోఘమైన శక్తి భగవంతుడు వాళ్లకు ప్రసాదించిన అసాధారణమైన వరం! కవి ఏమంటున్నాడో చూడండి – "మా పాదాలకు తెలుసు ఎత్తుపల్లాలు, మాచేతులకు తెలుసు ఆత్మీయుల కరచాలనాలు, మా చెవులకు తెలుసు ఆత్మీయుల కంఠస్వరాలు, మా మనసులకు తెలుసు మమ్ము ప్రేమించే వారి అందమైన రూపాలు" ఇవి స్వీయానుభవంతో పలికిన పసిడి పలుకులు. స్నిగ్ధ ముగ్ధ మనోహరమైన మరొక భావప్రకటనను పరికించండి.

"చూడగలిగిన జ్ఞాన చక్షువులుంటే పసిపాపల నవ్వుల్లో విరబూసిన పువ్వుల్లో, ఎగిరే గువ్వల్లో, వెలిగే దివ్వెల్లో ఉచ్ఛ్వాస నిశ్వాసల్లో గుండె చప్పుళ్లలో, అణువు అణువులో అంతర్యామిని చూడవచ్చు" భాషా, భావమూ ఒండొంటితో ఒరుసుకొంటూ సాగిపోవడం గమనించ దగ్గ విశేషం.

తన భావాలను అశ్వవేగంతో పరిగెత్తించడంలో పెంచల నరసింహం మంచి ఒడుపు, వయ్యారాలను చూపిస్తున్నాడు. అయితే కొన్ని చోట్ల ఉత్తమ కవిత్వం ఉండవలసిన చోట్ల ఉక్రోషం ఉరిమి చూస్తున్నది. ఆవేశం మంచిదే; కానీ దాని ఉల్బణం కవిత్వాన్ని వల్లన చేస్తుంది. "Poetry is emotions recollected in tranquility" అంటాడు కాలరిడ్జి. ఆవేశం నియంత అయి రాజ్యమేల కూడదు. నియమితమైన మాదిని మెప్పించేదిగా వుండాలి. "ఇక భాషా విషయికంగా ఒకటి రెండు మాటలు – "గాఢ చీకట్లు" అని కవి ప్రయోగించాడు. ఇది వైరి సమాసం; కవికైనా, రచయితకైనా భాషకు సంబంధించి రెండే రెండు ప్రమాణాలు. (Authorities) ఉన్నాయి. మొదటిది వ్యాకరణం; రెండవది వ్యవహారం. కవి ప్రయోగించే పదం గాని సమాసంగాని వ్యాకరణ సమ్మతమై ఉండాలి; లేదా ఆ మాటలు వాడుక భాషలో బాగా నలిగి రాటుదేలి ఉండాలి. అంటే ఈరెంటికి నడుమ మరొక మాటను పుట్టించడం సంప్రదాయ విరుద్ధం. "గాఢచీకట్లు"కు బదులు చిమ్మచీకట్లు, చిక్కని చీకట్లు అని అనవచ్చు కదా! ఈ "గాఢచీకట్ల"ను ఎంతగా సరిపెట్టుకుందామనుకున్నా పంటి కింద రాయిలా, కంటిలో నలుసులా సలుపుతున్నది. ఇది కవికి సహృదయంతో చేస్తున్న సూచన మాత్రమే. విమర్శకాదు.

ఈ కవితకు హిందీ, ఇంగ్లీషు అనువాదాలు కూడ చేర్చారు. ఇంగ్లీషు అనువాదం బొత్తిగా బాగ లేదు. అను

తొరవ 14వ పేజీలో

KIRAN ENTERPRISES
AUTHORISED SALES & SERVICE DEALERS
AMCO
THE RISK FREE BATTERY

Beside : Sindhura Nursing Home,
Fathekhanpet, G.N.T. Road, Nellore.
AMCO BATTERIES, INVERTORS,
OFFLINE & ON LINE U.P.S., R.O. SYSTEMS.
Cell : 9948843322, 9912027789
Ph : 0861 - 2342835

25వ వర్ధంతి

ఉలవపాటి జయ ప్రసాద్
M.Com., B.L.
జననం : 12-02-1956
మరణం : 13-11-1982
ఇట్లు
కుటుంబ సభ్యులు

Registered : RN 1156 / 57

No. PLG / NL / 9 - 8 / 06

తీర్థాంజలి



మాతృమూర్తిగా ప్రేమను పంచి, అమృతమూర్తిగా అందరికి అభిమానాన్ని పంచిపెట్టి,
ఆపదలో ఉన్న వారిని ఆదరించి, సమాజ సేవకు అంకితమైన

శ్రీమతి గండవరం సరోజనమ్మ గారు

(కీ॥శే॥ గండవరం ఆదినారాయణరెడ్డి గారి సతీమణి)

తేది 12-11-2007 సోమవారం ఉదయం 11-00 గంటలకు స్వర్గస్తులైనారు.

వారి పవిత్ర ఆత్మకు శాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తూ...

శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

ఇట్లు

తమ్ముళ్ళు

నేదురుమల్లి జనార్థన్‌రెడ్డి - రాజ్యలక్ష్మి

రాష్ట్రమంత్రివర్యులు

నేదురుమల్లి పద్మనాభరెడ్డి - ఇందిరావతమ్మ

కుమారుడు కోడలు

గండవరం మధుసూదన్‌రెడ్డి - గీర్వాణి

మనుమడు సూరజ్

మనుమరాలు అర్చన మనుమడు కొల్లి లక్ష్మీధర్ రెడ్డి

ప్రీతమ్ - శేష

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.